నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం అనుబంధం
ఆదివారం
అనుబంధం
21.9.2025



## కోరిన కోర్కెలు తీర్చే

# కోటదుర్గమ్మ

## చైర్మన్‌తో ముఖాముఖి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ఏడు విమానాశ్రయాలకు ప్రతిపాదనల్ని కేంద్రానికి పంపిందని వార్తలు వస్తున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలు మీ కు తెలిస్తాయి కదా? మీరేమంటారు?

= రాజశేఖర్ రెడ్డి కె. విజయవాడ

అవును రాజశేఖర్ గారూ... మీరు విన్నది నిజమే... ఏపీలో జిల్లాలలో ఎయిర్ పోర్టు ల ఏర్పాటు కు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ మేరకు కొత్త ఎయి ర్పోర్ట్లకు సంబం ధించిన కసరత్తు కూడా జరుగుతోంది. తాజాగా ప్రకాశం జిల్లా ఒంగోలు విమానాశ్రయం నిర్మాణం కోసం ప్రతిపాదించిన భూముల వివరాలను సర్వే నెంబర్ల వారీగా పంపాలని రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ (ఏపీఏడీసీఎల్) జిల్లా అధికారులను కోరింది. కొత్తపట్నం మండలంలో విమానాశ్రయం కోసం మొదటి దశలో 798ఎకరాలు, రెండో దశలో 300 ఎకరాలు, మొత్తం 1,098 ఎకరాలు సేకరించాలని ప్రతిపాదించారు. ఈ భూముల్లో వాన్పిక్తో పాటు ప్రభుత్వ భూములు, రైతుల నుంచి సేకరించాల్సిన భూములు కూడా ఉన్నాయి. ..ఇటీవల ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ జిల్లా అధికారులతో కలిసి విమానాశ్రయం కోసం ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. ఒంగోలు విమానాశ్రయం ఏర్పాటుపై అధ్యయనం చేయడానికి ఒక ప్రైవేటు సంస్థకు టెండర్లు పిలిచారు. ఈ క్రమంలో ప్రతిపాదిత భూముల వివరాలను సర్వే నెంబర్ల వారీగా పంపాలని ఏపీఏడీసీఎల్ కోరింది. ఇప్పటికే భూములకు సంబంధించిన జాబితా సిద్ధం చేశామని.. త్వరలోనే ఆ జాబితాను ఏపీఏడీసీఎల్కు పంపనున్నట్లు సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. ఒంగోలు విమానాశ్రయం నిర్మాణం కోసం ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోంది. ఒంగోలు విమానాశ్రయం నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఈ ఏడాది జనవరిలో ఢిల్లీ నుండి వచ్చిన ప్రత్యేక బృందం కొత్తపట్నంలోని భూములను పరిశీలించింది. విమానాశ్రయం ఏర్పాటుకు అనుకూలంగా ఉందని తెలిపింది. ప్రాజెక్టు సమగ్ర నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని ఏపీఏడీసీఎల్ ప్రకటన చేసింది. మొదటి విడత భూసేకరణకు రూ.102 కోట్ల పరిహారం అవసరమని అధికారులు అంచనా వేశారు. ప్రకాశం జిల్లాకు వాణిజ్యపరంగా మంచి పేరు ఉంది. ఇక్కడ గ్రానైట్, పొగాకు వంటి వ్యాపారాలు జరుగుతున్నాయి. చాలామంది ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారు. రామయ్యపట్నం పోర్టు దగ్గరలో ఉండటం, సముద్ర తీరం కూడా అందుబాటులో ఉండటంతో ఒంగోలులో ఎయిర్పోర్టు కట్టాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి ఎయిర్పోర్టు ఏర్పాటు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను చాలాసార్లు కలిశారు. సముద్ర తీరం దగ్గరగా ఉండటంతో ఒంగోలులో ఎయిర్పోర్టు కట్టడానికి అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు.

ఆసియా కప్ 2025లో పాకిస్తాన్తో జరిగిన మ్యాచ్లో యూఏఈ బౌలర్ జునైద్ సిద్దిఖీ సంచలనం సృష్టించాడు. పాకిస్తాన్లోనే పుట్టి యూఏఈకి ప్రాతినిధ్యం వహిస్తున్న జునైద్ సిద్దిఖీ, కీలకమైన నాలుగు వికెట్లు తీసి పాక్ బ్యాటింగ్ లైనప్ను కుప్పకూల్చాడు. అతని ధాటికి పాక్ జట్టు 150 పరుగుల లోపే పరిమితమైంది. అయితే, యూఏఈ బ్యాటింగ్ వైఫల్యంతో పాక్ విజయం సాధించింది. ఈ విజయంతో పాక్ సూపర్ 4కు చేరుకుందన్నది నిస్సందేహం. మీరేమంటారు.?

—డ్రైవు ఉమామహేశ్వరరావు, మణికొండ, హైదరాబాద్

**మీరన్నది నిజమే ఉమామహేశ్వరరావుగారూ...** ఆసియా కప్ 2025లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) బౌలర్ జునైద్ సిద్దిఖీ పాకిస్తాన్ను గడగడలాడించాడు. ఓపెనర్లతో పాటు కీలకమైన మిడిలార్డర్ బ్యాటర్లనూ పెవిలియన్కు పంపి ప్రత్యర్థిని భారీ స్కోర్ చేయకుండా నిలువరించాడు. అయితే ఇందులో ట్విస్ట్ ఏంటంటే జునైద్ సిద్దిఖీ యూఏఈ తరపున ఆడుతున్నా.. పుట్టింది మాత్రం పాకిస్తాన్లోని ముల్తాన్లో. దాంతో సొంత దేశంపైనే సత్తా చాటి తన పేరు పాక్కు వినిపించేలా చేశాడు. మూడు మ్యాచ్లలో 9 వికెట్లు తీసి ఈ ఆసియా కప్లోనే అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్గా నిలిచాడు. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా బుధవారం రాత్రి పాకిస్తాన్, యూఏఈ మధ్య ఆసక్తికర పోరు సాగింది. తప్పక గెలవాల్సిన ఈ మ్యాచ్లో పాక్ ఎట్టకేలకు విజయం సాధించింది. అయితే ఒకానొక దశలో యూఏఈ పోరాడుతున్నట్లు కనిపించినా పాక్ బౌలింగ్ ముందు చతికిలపడిపోయింది.టాస్ గెలిచిన యూఏఈ కెప్టెన్ ముహమ్మద్ వసీమ్ పాకిస్తాన్ను బ్యాటింగ్కు ఆహ్వానించాడు. యూఏఈ పేస్ బౌలర్ జునైద్ సిద్దిఖీ ఆరంభంలోనే పాక్ బ్యాటర్లకు షాక్ ఇచ్చాడు. మొదటి ఓవర్ ఐదో బంతికి సయీమ్ అయూబ్ను అవుట్ చేసిన జునైద్, తన రెండో ఓవర్లో షాహిబ్జాదా ఫర్హాన్ను పెవిలియన్కు పంపాడు. దాంతో పాక్ 9 పరుగులకే ఓపెనర్లు ఇద్దర్నీ కోల్పోయింది.డెత్ ఓవర్లలో పాకిస్తాన్ భారీ స్కోర్ చేస్తుందని అందరూ అనుకున్నప్పటికీ.. 17, 19వ ఓవర్లలో హిట్టర్లన్నీ అవుట్ చేసి జునైద్ తన సత్తా ఏంటో చాటాడు. మహమ్మద్ నవాజ్, మహమ్మద్ హారిస్ను వరస ఓవర్లలో అవుట్ చేసి పాక్ను 150 పరుగుల లోపే నిలువరించాడు. నాలుగు ఓవర్లు వేసిన జునైద్ సిద్దిఖీ కేవలం 18 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీసుకున్నాడు.పాకిస్తాన్ అందించిన లక్ష్యాన్ని ఛేదించడంలో యూఏఈ ఓపెనర్లు కొంత సహకరించినా.. టెయిలెండర్లు సింగిల్ డిజిట్స్కే అవుట్వ్వడంతో ఓటమి తప్పలేదు. యూఏఈలో రాహుల్ చోప్రా 35, ధ్రువ్ 20 పరుగులతో రాణించగా, ఏకంగా ఏడుగురు ఆటగాళ్లు సింగిల్ డిజిట్స్కే పరిమితమయ్యారు. దాంతో 17.4 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ విజయంతో పాక్ సూపర్ 4లో అడుగుపెట్టగా, యూఏఈ ఇంటిదారి పట్టింది.



**నూకారపు సూర్య ప్రకాశరావు**
చైర్మన్, సూర్య తెలుగుదినపత్రిక



### లలితసంగీత మహామహోపాధ్యాయ"

# మహాభాష్యం చిత్తరంజన్



శ్రీనివాస్ జొన్నల గడ్డం

(గత వారం తరువాయి)

'కోసల' రాగంలో వారు కూర్చిన "విరబూసి ఇరుల తరులు" పాటని 9 సం.ల శ్రీకర్ 'పాడుతా తీయగా' ఫైనల్స్లో పాడినప్పుడు ఎస్.పి. బాలసుబ్ర హ్మణ్యం గారి కళ్ళు చెమర్చి, వాడిని అక్కున చేర్చుకుని, ముద్దు పెట్టుకుని, ఉత్తమప్రతిభాపురస్కారాన్ని ఇచ్చిన సంఘటన మరచిపోలేనిది.పాటని నేర్పేటప్పుడు దాని సాహిత్యంలోని భావుకతని ఎక్కడికక్కడ ప్రస్తావిస్తూ, దానికి అనువైన రాగాన్ని ఎంచుకున్న విధానాన్ని సూచిస్తూ, బాణీలో స్వరాక్షరాలు, అన్యస్వరప్రయోగాల చమత్కారాన్ని ఎత్తి చూపుతూ– ఇలా ఎన్నో విశేషాల వివరణతో కూడిన పద్ధతి మాస్టర్ గారిది. అంతేకాదు, వాటిలోని వివరాల పట్ల ఒక ఖచ్చితత్వం ఉంటుంది. ఔత్సాహిక శిష్యులకి అది ఒక మందాకినీప్రవంతి. మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే వారు శిష్యుల నుండీ ప్రశ్నలని ఆశిస్తారు. తగినంత ఆలోచనని చేసి, లోతుగా నేర్చుకోవాలని ఆశిస్తారు. ఉత్తమశ్రేణికి చెందిన గురువుల లక్షణం అది!

అలాగే, శాస్త్రీయసంగీతాన్ని కూడా ఎలా అర్థం చేసుకోవాలో చెపుతుంటారు. "నీ దయ రాదా" కీర్తనయొక్క పల్లవిలో ఉన్న ఒక్కొక్క సంగతీ ఎందుకు అలా ఉన్నది అని వారు చేసిన విశ్లేషణ నాకు ఎన్నో కొత్త కోణాలను చూపించింది. సమకాలీన శాస్త్రీయ గాయకులు వాటిని పాడుతున్న పద్ధతిని నిరసిస్తూ, వారు ఒక మాటని అన్నారు: "విద్వాంసుడు వేరు– కళాకారుడు వేరు." ఆ ఒక్క వాక్యం నాకు ఎన్నాళ్ళుగానో ఉండిపోయిన కొన్ని ప్రశ్నలకి సమాధానాలని ఇచ్చింది. శాస్త్రీయ, లలితశాస్త్రీయ, లలిత, జానపద, పాశ్చాత్య సంగీతపద్ధతులని అన్నిటినీ ఆకళింపు చేసుకున్న మాస్టర్ గారు వాటి తులనాత్మక పరిశీలనని చేయగల అతి కొద్దిమందిలో ఒకరు అని నిస్సందేహంగా చెప్పవచ్చు.వైలక్షణ్యం ఒక అత్యున్నతస్థాయి గాయకులుగా, సంగీతకారులుగా, వాగ్గేయకారులుగా మాత్రమే చూస్తే మాస్టర్ గారిలోని విలక్షణతని పూర్తిగా పట్టుకోలేము. అదనంగా చిత్తరంజన్ గారి ప్రత్యేకత ఏమిటి అనే ప్రశ్నని వేసుకుంటే, నాకు కనిపించే ముఖ్యమైన లక్షణాలు మూడు: (1) అలుపెఱుగని జ్ఞానపిపాస, (2) అకుంఠితకార్యదీక్ష, (3) తనకు తెలిసిన సర్వస్వాన్నీ శిష్యులకి నేర్పాలనే తపన. విడివిడిగా ఈ మూడు లక్షణాలనీ వ్యక్తుల్లో మనం గమనిస్తూ వుంటాము. కానీ, ఒకే వ్యక్తిలో ఈ మూడింటి కలయిక చాలా అరుదు. చిత్తరంజన్ గారు అటువంటి అరుదైన వ్యక్తి. మాస్టర్ గారికీ, నాకూ సాలూరు రాజేశ్వరరావు గారి పాటలు చాలా ఇష్టం. "పాట పాడుమా కృష్ణా", "ఎందుకే నీకింత తొందర" (మల్లీశ్వరి), "ఆ తోటలో నొకటి ఆరాధనాలయము", మొ. పాటలలోని ప్రయోగాలగురించి మేము గంటల కొద్దీ చర్చించుకున్నాము. ఆ చర్చలలో అనేక గూఢమైన విషయాలు వెలికి వస్తుండేవి. ఒక్క స్వరం పాటని ఎంతగా ప్రభావితం చేయగలదో. ఒక్క స్వరప్రస్తారం పాటకి తనదైన ముద్రని ఎలా ఇవ్వగలదో వివరించేవారు.

ఇటీవలి ఒక సంఘటనని ప్రస్తావిస్తాను. మలయాళ సంగీతదర్శకులు దేవరాజన్ గారి పాటలని వింటుంటే 1975 సినిమా "స్వామి అయ్యప్ప" (డబ్బింగ్) లోని 'జగముల నేతా భాగ్యవిధాతా శ్రీమన్నారాయణా' పాట తటస్థపడింది. కర్నాటక భైరవి రాగం ఆధారంగా చేసిన సినిమా పాటలు చాలా తక్కువ. ఆ పాట భైరవిలా వినిపించింది. వెంటనే మాస్టర్ గారికి పాట %శీబుబఎవ% లింక్ ని మెసేజ్ చేశాను. అప్పుడు సమయం రాత్రి 10:15. కొద్ది నిమిషాలలోనే మాస్టర్ గారు ఫోన్ చేశారు. ఆ పాట భైరవిలోనే ఉందని ధ్రువపరిచారు. పాటయొక్క కాంపోజిషన్ గురించీ, యేసుదాస్ గారి గానంగురించీ కాసేపు మాట్లాడుకున్నాము. దాదాపు 84 సంవత్సరాల వయసులో వారికి ఉన్న ఈ తృష్ణా, ఉత్సాహమూ నావంటి వారందరికీ గొప్ప స్ఫూర్తి!

**సువర్ణసౌరభం**

"సంగీతజ్ఞానము భక్తి వినా సన్మార్గము గలదే", "నిధి చాల సుఖమా" అన్న త్యాగరాజ స్వామి తత్త్వసారం తొలినుండీ నిబిడీకృతమైన అమనస్కులు చిత్తరంజన్ గారు. అంతర్దృష్టితో సచ్చిదానంద దస్వరూపులైన శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారిని ఉపాసించి, అపారమైన ఆధ్యాత్మికజ్ఞానార్జన చేశారు. సంక్లిష్టమైన అద్వైత, విశిష్టాద్వైత, ద్వైత సిద్ధాంతాలను విశదీకరిస్తూ "శ్రీ సుబ్రహ్మణ్యతత్త్వం" సంపుటి ద్వారా ఎన్నో కీర్తనలని వెలువరించిన వాగ్గేయకారులు! ఆత్మ, అహం భావనల తాత్త్వికమూలాలని శోధించి, అద్వైతస్థితిని చేరుకున్న వీరు, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అనుజ్ఞతో "అవధూత శ్రీ షణ్ముఖ చిత్తరంజనస్వామి"గా ఇప్పటికి దాదాపు 140 మందికి జ్ఞానదీక్షని ఇచ్చారు. నిత్య సాహిత్య, సంగీత, ఆధ్యాత్మిక కృషీవలురైన డా. చిత్తరంజన్ గారితో ప్రత్యక్షపరిచయం నా భాగ్యం. వారికి నా పాదాభివందనాలు!!

ఆదివారం అనుబంధం
సూర్య
www.suryaa.com
21.9.2025




## ముఖచిత్ర కథనం

భారతావని అంతరిక్ష పరిశోధనలలో వేస్తున్న ముందడుగులపై పై విపులమైన వ్యాసం ప్రచురించినందుకు ధన్యవాదాలు, రచయితకు, ప్రచురణ కర్తలకు కృతజ్ఞతలు అనేక అంశాలను, మాకు తెలియని వాటిని విపులంగా, వివరంగా వివరిస్తూ ఒయాజమాన్యానికి ధన్యవాదాలు. సందర్భానుసారంగా మీ కథనాలు బాగున్నాయి. ఇదే పంథా కొనసాగించండి.

**-కస్తూరి శివరావు, విజయవాడ**

**-చినవీరభద్రుడు కణపాక, హైదరాబాద్**

## సినిమా రివ్యూలు

వారం వారం విడుదలవుతున్న సినిమాలపై మీ విశ్లేషణ బాగుంది. ధన్యవాదాలు. ఓటిటి సినిమాలపై కూడా విశ్లేషణ చేయటం హర్షణీయం.

**- ఎలకల రవికుమార్, విశాఖపట్నం**

**- లింగమనేని రాజేష్,**
**అనపర్తి**

**-వాడపల్లి గణేష్ కుమార్**
**హైదరాబాద్**

## బుడత బాగున్నాడు

చిన్నారి ప్రపంచంలా ప్రచురిత మవుతున్న బుడత పేజీలో చిన్నారులకు వుపయుక్తంగా రచయితలు రాస్తున్న కథలు బాగున్నాయి. అలాగే పజిల్స్ విజ్ఞాన వంతంగా ఉన్నాయి. తెలుగువారి శతకాలు, పద్యాలు అప్పుడప్పుడు మిస్ అవుతున్నాం. తప్పక ప్రచురించండి

**-కోరుట్ల రమాదేవి, తెనాలి**

**-మక్కామల పద్మావతి, హైదరాబాద్**

సాహిత్యం

## బాలల మొగ్గలు

పలకపై ఓనమాల ఒరవడిని నేర్చుకుంటూ
నిత్యం ఆటపాటలతో గడిపే నేస్తాలు బాలలు
నేటి పిల్లలే రేపటి ఉషోదయపు కిరణాలు
బోసినవ్వులు చిందిస్తూ అందరికీ
కనిపించే నిజమైన స్వేచ్ఛ హృదయాలు
బాల్యదశన వికసించే పసిడి పువ్వులు
చిన్నచిన్న ఆలోచనలను మొలకెత్తించి
మహావృక్షముగా నిలిచే అవిశ్రాంత కలువలు
విజ్ఞాన సముపార్జనకు నిఘంటువు ముత్యాలు
నిరంతరం పాలజున్నువోలె నవ్వుతూనే
అందమైన ప్రేమలను పంచుతారు
జ్యోతిలాంటి వెన్నెముద్దలు బాలలు
అమ్మానాన్నలను అనునిత్యం పూజిస్తూ
అపురూప ప్రేమలను పొందే



బాలమొగ్గలు
కనిపించే దైవాలే కల్మషంలేని కరదీపికాలు

**డాక్టర్ పగిడిపల్లి సురేందరు**
**8074846063**

## బతుకమ్మ ఆడుదాం...

బతుకమ్మని పేర్చినట్టు బతుకమ్మను ఆడినట్టు
చిత్రాలు చిందులేస్తున్న కాలం
ఎ ఐ బూమ్ లతో ఎన్నో వింతలు
కాలం ఆధునికమై వెక్కిరిస్తోంది
సెల్లు ఫోన్లలో ఆటలు ఆడిస్తున్నాయి
సంస్కృతి సాంప్రదాయాల తీపిని
నేటి తరానికి రుచి చూపించాలి
స్టేటస్ పిక్ ల గురించో..
ముఖ పుస్తకంలో ముఖచిత్రం కావటం గురించో
మాటలెందుకు... పాటలెందుకు...
చిత్త శుద్ధితో బతుకమ్మ ఆడుదాం...
బతుకమ్మ అంటే..బతుకును నేర్పిన ఉద్యమం
దొరల పెత్తనాన్ని దునిమాడిన జానపదం
నీళ్లులేని తెలంగాణలో క 'న్నీటి ' చెలిమె బతుకమ్మ
కాయ కష్టం లో
ఆత్మీయ చెలిమి బతుకమ్మ పని పాటల జమిలి
బ్రతుకు పాటల బలిచైతన్యపు కలిమి బతుకమ్మ
బతుకమ్మ అంటే.. తనను తాను తవ్వి పోసుకున్న పాట
తనకు తానై ఉవ్వెత్తున్నారిన పాట
తనువెల్ల పల్లవించిన పాట
ఒక తలపోత..ఒక వల పోత
విజయ గాధల పూల పోత
పరిపరి విధాల పరివ్యాప్తమైన
పల్లె పాట పడతుల ఆట
బ్రతుకు పోరును పరిచిన సామూహిక జీవన బాట
చిమ్మని చీకట్లలో పూల వెలుగు బతుకమ్మ
కమ్మని ఆటల్లలో స్వేచ్ఛా పులుగు బతుకమ్మ
చైతన్యపు చప్పట్లలో సంప్రదాయ తెలుగు బతుకమ్మ
ప్రకృతి పులకింతలతో పురివిప్పుకునే
విజయగాధల ఆస్తీ సంస్కృతికి తొలి కిస్తీ
ఆడపడుచుల దోస్తీ ఉద్యమాల ఊపిరి
ఊయల పాటల ఝరి బతుకమ్మ
కోలాటాల సవ్వడిలో సమైక్య సాధనా గీతిక
సమిష్టి భావనా పతాక తెలంగాణ అస్తిత్వ ప్రతీక
ప్రకృతి ఒడిలో పూదోట వేల పాటల ఊట
ఆడపడుచుల సయ్యాట కోటి గొంతుల బావుట బతుకమ్మ..!

**డా.కటుకోర్ఖ్వల రమేష్,సెల్:9949083327**

# "వేదాలు - భారతీయ జ్ఞానసంపద, ఆధునిక విజ్ఞానం వైపుకి..."



మనం, మన రోజువారీ జీవితంలో పసుపు, కుంకుమలు వాడటం, వాకిట్లో అలుకు చల్లి ముగ్గులు వేసుకోవడం, పండుగల సందర్భంగా మంత్రాలు జపించడం సాధారణంగా చేస్తూనే ఉంటాము. కానీ ఈ ఆచారాలు సంప్రదాయాల వెనుక దాగి ఉన్న మూలాధారం ఏమిటి అని ప్రశ్నించుకుంటే సమాధానం సరళమైనదే, "వేదాలు" సంబంధిత వ్మాయం. భారతీయ సంస్కృతి యొక్క మూలాలను గుర్తించాలంటే, మొదట వినిపించే శబ్దం వేదాలదే. ఇవి కేవలం మతపరమైన స్తోత్రాలుగా మాత్రమే కాకుండా, తరతరాలుగా భారతీయుల జీవితానికి మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయి. ఇప్పుడు కూడా వేదాలు చెప్పిన ఎన్నో మంచి విషయాలు,సమాజం, విద్య, వైద్యశాస్త్రం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో కనిపిస్తూనే వుంటాయి.

**వేదాల చరిత్ర ::** చరిత్రకారుల అంచనాల ప్రకారం, వేదాలు కనీసం 3000 సంవత్సరాల క్రితం నుంచే, మౌఖికంగా చెప్పబడి వున్నవి. రుగ్వేదం సుమారు క్రీ.పూ. 1500 ప్రాంతంలో చెప్పబడింది. తదుపరి యజుర్వేదం, సామవేదం, అథర్వణ వేదం వేదవ్మాయం విస్తరించింది. ఈ నాలుగు వేదాలు మాత్రమే కాకుండా, వాటి అంశాలు, సంహితలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు మొదలగునవి జీవనవిధానానికి విభిన్న కోణాలను అందించాయి. అంతేకాకుండా, ఆయుర్వేదం, ధనుర్వేదం, స్థాపత్యవేదం, గంధర్వవేదం వంటి ఉపవేదాలు మన ఆరోగ్యం, సంగీతం, యుద్ధకళలు, నిర్మాణ శాస్త్రాలను వెలుగులోకి తీసుకొచ్చాయి. వేదాల్లో భౌతిక శాస్త్రం సూత్రాల యొక్క రూపురేఖలు కనిపిస్తాయి. ఇటీవలి పరిశోధనలు, వీటిని ఆధునిక టెక్నాలజీతో సమీకరించి, ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ ను సమ్మిళితం చేస్తున్నాయి.

**మన సంస్కృతి - వేదాలు ::** ప్రతి ఇంటి ముందు రంగవల్లి వేయడం నుండి పండుగల్లో యజ్ఞాలు చేయడం వరకు, అన్ని ఆచారాలకు వేదాలే మూలం అని భావించబడుతుంది. వివాహం,గృహప్రవేశం, ఉపనయనం వంటి సంస్కారాలు మొదలగు ఆచారాలు వేదోక్త పద్ధతులపైనే ఆధారపడి ఉన్నాయి. సామవేదం లేకుండా కర్ణాటక సంగీతాన్ని ఊహించలేం. ఆలయాల్లో వినిపించే రాగాలు సామవేద ధ్వనుల ప్రతిధ్వనులే. అథర్వణ వేదంలో వివరించిన తులసి, పసుపు, అశ్వగంధ వంటి ఔషధాలు నేడు ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యపరంగా తప్పనిసరి హెల్త్ సప్లిమెంట్స్ గా మారాయి. అంతే కాకుండా, "ఓం" (ఓంకారం) ధ్వని గురించి ఆధునిక శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. శబ్దతరంగాలు మెదడు నాడులపై ఎలా ప్రభావం చూపుతాయో శాస్త్రీయంగా నిరూపించారు.

వేద **విజ్ఞానం ::**వేదాలు కేవలం ఆచారాలకు మాత్రమే పరిమితం కాకుండా జ్ఞాన విస్తరణకు కూడా మూలం అని చెప్పవచ్చును. తత్త్వ శాస్త్రముల భావనలో, ఉపనిషత్తులు ఆత్మ-బ్రహ్మ తత్త్వాల ను వివరించాయి. "అహం బ్రహ్మోస్మి" అనే భావన మానవుని పరిమితులను అధిగమించేలా చేస్తుంది. గణిత శాస్త్ర పరంగా, బౌధాయన శుల్బసూత్రంలోని సిద్ధాంతాలు పై థాగరస్ సిద్ధాంతానికి ముందే ఉన్నాయి. ఖగోళ శాస్త్ర పరంగా వేదజ్యోతిషం ద్వారా గ్రహగతులను అంచనా వేసి పంటల సమయాన్ని నిర్ణయించేవారు. వైద్య శాస్త్ర పరంగా, చరక, సుశ్రుత సంహితలు వేదాధారంగా అభివృద్ధి చెంది, శస్త్రచికిత్స, ఔషధశాస్త్రాలను ప్రపంచాని కి పరిచయం చేశాయి. ఇటీవలి ఒక అధ్యయనం ప్రకారం, వేదాలు ఆధునిక ఫ్యామిలీ సైన్స్ లో కూడా శాస్త్రీయ ప్రామాణికాలుగా మారాయి.

**కొన్ని చర్చనీయాంశాలు ::** వేదాల చరిత్ర గురించి కొన్ని వివాదాలు ఎప్పటికీ కొనసాగుతున్నాయి. ప్రధానంగా, ఆర్యన్ మైగ్రేషన్ థియరీ (ఆర్యుల వలస ) గురించి ఎక్కువగా చర్చ జరుగుతుంది. 19వ శతాబ్దంలో ప్రతిపాదించిన ఆర్యన్ ఇన్వేషన్ థియరీ (ఆర్యుల ఆక్రమణ సిద్ధాంతం) ప్రకారం, ఆర్యులు క్రీ.పూ. 1500 ప్రాంతంలో మధ్య ఆసియా నుంచి వచ్చి, ఇండస్ వ్యాలీ సివిలైజేషన్ (సింధు లోయ నాగరికత)ను నాశనం చేశారని చెప్పబడింది. కానీ ఆధునిక జెనెటిక్స్ భాషాశాస్త్రం పరిశోధనలు దీన్ని మైగ్రేషన్ (వలస) గా మార్చాయి. ఇది క్రీ.పూ. 2000 తర్వాత నెమ్మదిగా జరిగినదని సూచిస్తున్నాయి. కొందరు చరిత్రకారులు మాత్రం ఇది పూర్తిగా కల్పితం అని, వేదాలు స్థానిక భారతీయ సంస్కృతి నుంచే ఉద్భవించాయని కూడా వాదిస్తుంటారు. రుగ్వేదం విషయంలో డేటింగ్ (కాల నిర్ణయం) కూడా 1900-1700 క్రీ.పూ. మధ్య ఉంటుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఏదేమైనా, ఈ వివాదాలు వేదాల గొప్పతనాన్ని ఏ మాత్రం తగ్గించవు. అదేసమయంలో ఈ చర్చనీయాంశాలు జ్ఞానాన్ని మరింత లోతుగా పరిశోధించమని ప్రేరేపిస్తాయి అని చెప్పడం సముచితమే.

**వేదాలు - ఆధునిక భావనాలు ::** వేదాలు పురాతన కాలానికి మాత్రమే సంబంధించినవని అనిపించవచ్చు. , కానీ, అవి ఆధునిక భావనలో కూడా ఇపుడు చెప్ప బడుతున్నాయి. ఆరోగ్య రంగంలో, కోవిడ్-19 మహమ్మారి తర్వాత, అథర్వణ వేద మూలమైన ఔషధాలపై పరిశోధనలు పెరిగాయి. ఒక అంచనా ప్రకారం, భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ ద్వారా, మూలికా ఔషధాల మార్కెట్ను 2025లో 24.87 బిలియన్ డాలర్ల పరిశ్రమగా తీర్చిదిద్దుతోంది. అంతేగాక, 2030 నాటికి ఇది 34.48 బిలియన్ డాలర్లకు చేరుతుందని కూడా ఒక అంచనా. పర్యావరణమునకు సంబంధించి, వేదాల్లోని ప్రకృతి స్తోత్రాలు, సూర్యుడా, వాయువా, అగ్నిదేవా అంటూ చెప్ప బడినవి, ఇపుడు సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ తో అనుసంధానమవుతున్నాయి. విద్యావ్యవస్థకు సంబంధించి, దేశంలోని అనేక విశ్వవిద్యాలయాలు "ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ ఐ కె ఎస్ )" కోర్సులను ప్రారంభించాయి. 2025 జూలై 1 నుంచి ఐ కె ఎస్ రీసెర్చ్ సెంటర్-5 స్కీమ్తో పరిశోధనకు 5 కోట్ల రూపాయలు నిధులు అందిస్తున్నారు. కృత్రిమమేధ, విద్యా సాంకేతికత (ఎడ్టెక్)తో ఐ కె ఎస్ ను సమ్మిళితం చేసి ఉన్నతవిద్యలో విప్లవాత్మకం అని చెప్పగలిగే మార్పులు చేస్తున్నారు. ఇస్రో మాజీ చైర్మన్ చెబుతున్న ప్రకారం, వేదాల నుంచి ఆధునిక ఖగోళ శాస్త్రం వరకు భారత్ విశ్వం అవగాహనకు దోహదపడింది. కంప్యూటేషనల్ ఆస్ట్రానమీ లో వేద గణన పద్ధతులను కూడా పరిశీలిస్తున్నారు.ఇంకా చెప్పాలంటే, వేదాలు కేవలం మంత్రాల సమాహారం మాత్రమే కావు, అవి జీవన మార్గదర్శకాలు. ఆధ్యాత్మిక అర్థం ఇవ్వడమే కాకుండా, ఆరోగ్యం, ప్రకృతి, జ్ఞానాన్ని కాపాడమని కూడా నేర్పుతాయి.

"ప్రాచీన విజ్ఞానాన్ని విసర్జించకు, శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించి, ఆధునిక జీవితంలో ఉపయోగించుకో." అనేది వేదాల నుండి మనం నేర్చుకోవాల్సిన సందేశం.

ముక్తాయింపుగా, వేదాలు కాలం చెల్లిన గ్రంథాలు మాత్రం కావు, అవి నిత్యనూతన వెలుగులు. ఆధునిక కాలంలో శాస్త్రీయ ధృవీకరణతో వాటిని సమాజంలో అన్వయించగలిగితే, భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి. అందుకే, వేదాలను కేవలం మంత్రాలుగా కాకుండా, జీవన శాస్త్రంగా అర్థం చేసుకోవాలి. మనం ప్రాచీన జ్ఞానాన్ని మార్గదర్శనంగా భావిస్తేనే, భవిష్యత్ పథాన్ని మరింత వేగంగా ప్రకాశవంతం చేయగలము.

**- అశోక్ గుంటుక, 9908144099**

# బుడత



## బాలల కథ

## స్వేచ్ఛ



రాజుకు పక్షులు అంటే చాలా ఇష్టం. ఎప్పుడు వాళ్ళ నాన్న తో "పక్షులు తెచ్చుకుందాం నాన్న" అంటూ అడిగేవాడు. వాళ్ల నాన్న రాజుతో "పక్షులను బంధించకూడదు వాటిని స్వేచ్ఛగా వదిలేయాలి"అని అంటూ ఉండేవాడు. కానీ రాజు మాత్రం వాళ్ల నాన్న తో "అది అంతా నాకు తెలీదు, నాకు మాత్రం పక్షులు కావాలి"అంటూ గోల చేసేవాడు.

ఒకరోజు రాజు వాళ్ళ నాన్నతో కలిసి బడి నుండి వస్తూ ఉండగా, దారిలో చిన్న చిన్న పిట్టలను పంజరంలో పెట్టి అమ్ముతూ ఒక వ్యక్తి కనిపించాడు. ఆ పిట్టలని చూసిన రాజు "నాన్న నాకు ఆ పిట్టలు కావాలి"అంటూ గోల చేశాడు. ఎంత చెప్పినా రాజు వినకపోయేసరికి వాళ్ళ నాన్న ఆ పిట్టలను కొనుగోలు చేశాడు. రాజు ఆ పిట్టలను పంజరంలో పెట్టి ఇంటిలో వేలాడదీశాడు. రోజు వాటికి ఆహారం పెడుతూ, చూస్తూ మురిసిపోయేవాడు.

కొద్ది రోజులు గడిచాయి. ఒకరోజు రాజు పొద్దున్నే నిద్ర లేస్తూ కళ్ళు తెరవబోయాడు. కళ్ళు నులుముకుని తీస్తే కానీ కను రెప్పలు తెరుచుకోలేదు. వెంటనే వెళ్ళి మొహం కడుక్కొని తల్లి దగ్గరికి వెళ్లి చెప్పాడు. ఆమె రాజుతో"నీకు కళ్ళ కలక వచ్చింది" అని చెప్పింది. బడికి వెళ్లొద్దు అని అనింది. రాజు ఎందుకని అడిగితే "అది అంటూ వ్యాధి మిగతా వారికి కూడా సోకుతుంది కాబట్టి తగ్గేవరకు బయటికి వెళ్లొద్దు" అని చెప్పింది.

అలా జాగ్రత్తలు తీసుకున్నా కూడా వారం రోజులు పాటు బయటికి వెళ్లలేకపోయాడు. స్నేహితులని కలవలేకపోయాడు. పంజరంలోని పక్షులకు కూడా వాళ్ళ అమ్మే ఆహారం పెట్టేది. వాటి దగ్గరికి కూడా రాజుని వెళ్లొద్దు అని చెప్పింది. వారం రోజుల తర్వాత "కళ్ళ కలక" నయమైపోయింది. అది తెలియగానే వెంటనే పరిగెత్తుకుంటూ వెళ్లి పంజరం తలుపును తెరిచాడు. పంజరంలో ఉన్న పిట్టలను ఎగిరేశాడు. అవి స్వేచ్ఛగా ఎగురుకుంటూ వెళ్లిపోయాయి.

అది చూసిన వాళ్ళ అమ్మ రాజుతో "ఎందుకు వదిలేసావు" అని అడిగింది. అప్పుడు రాజు "వారం రోజులు నేను బయటకి వెళ్లలేకపోతేనే ఉండలేకపోయాను. అలాంటిది వాటిని ఎల్లకాలం పంజరంలో బంధించడం వల్ల అవి ఎంత బాధపడుతున్నాయో కదా! అందుకే వాటిని వదిలేసాను"అని అన్నాడు. అది విన్న వాళ్ళ నాన్న"మంచి పని చేశావు"అంటూ మెచ్చుకున్నాడు.

**– పల్లా దీపిక 8639695670**








# నేటి స్త్రీ - నవదేవతల శక్తి సమాహారం

దేవి నవరాత్రులు కేవలం పూజలు, ఉత్సవాలు కాదు. అవి మన లోపల దాగి ఉన్న అంతులేని శక్తిని, ధైర్యాన్ని మేల్కొల్పే పర్వదినాలు. తొమ్మిది రాత్రులు మనం పూజించే నవదేవతలు, నిజానికి నేటి మహిళల జీవితానికి, వారి పోరాటాలకు ప్రతీకలు. ప్రతి మహిళా తనలో ఈ తొమ్మిది రూపాలను ఎలా చూడవచ్చో, వాటి నుంచి ఎలా స్ఫూర్తి పొందవచ్చో చూద్దాం.

**1. శైలపుత్రి** – మీలోని ధృడమైన సంకల్పం
మొదటి రోజు పూజించే శైలపుత్రి హిమాలయ పర్వతాల కూతురు. పర్వతాల మాదిరిగా ఆమె స్థిరత్వం, అచంచలమైన ధైర్యానికి చిహ్నం. మీ లక్ష్యాల పట్ల పట్టు వదలని సంకల్పం ఉంటే, ఎంతటి కష్టమైనా పర్వతంలాగే స్థిరంగా ఎదుర్కోగలరు. మీ కష్టానికి, నైపుణ్యానికి మీరే నిలువుటద్దంలా నిలబడండి.

**ప్రేరణ:** మీరు ఒక వ్యాపారాన్ని ప్రారంభించి, అనేక ఆటంకాలను ఎదుర్కొంటున్నారా? శైలపుత్రిలా మీ సంకల్పంపై విశ్వాసం ఉంచండి. ప్రతి అపజయం ఒక పర్వతం లాంటిదని, దాన్ని దాటడం మీ చేతుల్లోనే ఉందని నమ్మండి.

**2. బ్రహ్మచారిణి** – మీలోని పట్టుదల
బ్రహ్మచారిణి తన తపస్సుతో పరమశివుడిని పొందింది. ఈమె పట్టుదలకు, ఏకాగ్రతకు చిహ్నం. మీ కలలను నిజం చేసుకోవడానికి మీరు పడే ప్రతి శ్రమ, ప్రతి త్యాగం బ్రహ్మచారిణి తపస్సుతో సమానం. మీ కృషిని, పట్టుదలను ఎవరూ ప్రశ్నించలేరు.

**ప్రేరణ**: మీరు ఒక పరీక్షలో విజయం సాధించడానికి చాలా కష్టపడుతున్నారా? లేదా ఒక నైపుణ్యం నేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారా? బ్రహ్మచారిణిలా మీ ధ్యాసను మీ లక్ష్యం మీదనే కేంద్రీకరించండి. మీ పట్టుదల తప్పకుండా మీకు విజయాన్ని అందిస్తుంది.

3. చంద్రఘంట – మీలోని ఆత్మవిశ్వాసం
చంద్రఘంట శాంతికి చిహ్నం. అయితే ఆమె చేతిలో ఉన్న



ఆయుధాలు ఆమె బలాన్ని, ఆత్మవిశ్వాసాన్ని సూచిస్తాయి. మీ జీవితంలో ఎన్ని సమస్యలు వచ్చినా, ప్రశాంతంగా పరిష్కరించుకుంటూనే, మీ ఆత్మవిశ్వాసంతో వాటిని ఎదుర్కొనండి.

ప్రేరణ: మీ బాస్ లేదా సహోద్యోగులు మిమ్మల్ని తక్కువగా అంచనా వేస్తున్నారా? చంద్రఘంటలా ప్రశాంతంగా మీ పనిని చేయండి. మీ ప్రతిభ, ఆత్మవిశ్వాసం మీ కోసం మాట్లాడతాయి.

**4. కూష్మాండ** – మీలోని సృజనాత్మకత
సృష్టిని సృష్టించిన కూష్మాండ సృజనాత్మకతకు ప్రతీక. మీలోని ప్రతిభను బయటకు తీయండి. కొత్త ఆలోచనలతో, సృజనాత్మకతతో మీ జీవితానికి కొత్త అర్థం, కొత్త వెలుగులు ఇవ్వండి.

**ప్రేరణ:** ఇంట్లో ఉంటూనే కొత్తగా ఏదైనా చేయాలనుకుంటున్నారా? కూష్మాండలా మీలోని సృజనాత్మకతను ఉపయోగించి, ఒక కొత్త వ్యాపారాన్ని లేదా కళను నేర్చుకోండి. మీ సృజనాత్మకతే మీకు కొత్త దారులు చూపిస్తుంది.

5. స్కందమాత – మీలోని మాతృత్వం, రక్షణ
స్కందమాత స్కందుడికి తల్లి. ఆమె మాతృత్వం, ప్రేమ, రక్షణకు చిహ్నం. మహిళలు తమ కుటుంబానికి మాత్రమే కాదు, సమాజానికి కూడా మాతృత్వపు ప్రేమను, రక్షణను అందించగలరు.

ప్రేరణ: మీ చుట్టూ ఉన్నవారికి, లేదా పేద పిల్లలకు సహాయం చేయాలనుకుంటున్నారా? స్కందమాతలా మీలో ఉన్న ప్రేమను పంచండి. మీ రక్షణ, ప్రోత్సాహం ఎన్నో జీవితాలను మార్చగలవు.

6. కాత్యాయణి – మీలోని ధైర్యం, పోరాటస్ఫూర్తి
కాత్యాయణి అన్యాయాన్ని అంతం చేయడానికి పోరాడింది. అన్యాయం, వివక్ష, అసమానతలకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడే శక్తి ప్రతి మహిళలో ఉంది.

ప్రేరణ: మీరు పని చేసే చోట లేదా సమాజంలో ఎక్కడైనా అన్యాయం చూస్తున్నారా? కాత్యాయణిలా ధైర్యంగా నిలబడండి. మీ గొంతుక ఎంతోమందికి స్ఫూర్తినిస్తుంది.

**7. కాళరాత్రి** – మీలోని భయాల జయం
కాళరాత్రి చీకటిని, భయాలను అంతం చేసే శక్తివంతమైన రూపం. మీలోని భయాలను, సందేహాలను జయించండి. మీ గతాన్ని కాకుండా, మీ భవిష్యత్తును వెలిగించుకోండి.

**ప్రేరణ:** మీ గత అనుభవాలు మిమ్మల్ని ముందుకు వెళ్లనివ్వడం లేదా? కాళరాత్రిలా వాటిని ఎదుర్కొని, మీ జీవితాన్ని కొత్తగా ప్రారంభించండి. మీలో ఉన్న ధైర్యమే మీకు వెలుగు చూపిస్తుంది.

**8. మహాగౌరి** – మీలోని అంతర్గత సౌందర్యం
మహాగౌరి కేవలం బాహ్య సౌందర్యానికి కాదు, అంతర్గత స్వచ్ఛతకు ప్రతీక. మీ ఆత్మగౌరవాన్ని గౌరవించుకోండి. మీ వ్యక్తిత్వమే మీ గొప్ప అందం.

ప్రేరణ: సమాజం మిమ్మల్ని తక్కువగా అంచనా వేస్తోందా? మహాగౌరిలా మీలోని గొప్పతనాన్ని, మీ నిజమైన అందాన్ని బయటపెట్టండి. మీ ఆత్మగౌరవాన్ని ఎప్పటికీ వదులుకోవద్దు.

9. సిద్ధిదాత్రి – మీలోని విజయం
సిద్ధిదాత్రి అన్ని కోరికలను తీర్చే దేవత. మీరు చేసిన కృషికి, పట్టుదలకు చివరికి విజయం లభిస్తుందని నమ్మకం ఉంచండి. మీరు కోరుకున్న లక్ష్యాన్ని సాధించగలరని విశ్వసించండి.

ప్రేరణ: మీరు ఏదైనా కల కోసం కష్టపడుతున్నారా? సిద్ధిదాత్రిలా మీ కృషికి తప్పకుండా ఫలితం ఉంటుందని నమ్మండి. మీ విజయమే మీ గొప్ప సిద్ధి.

ముగింపు: ప్రతి మహిళా ఒక నవదేవత. మనకు మనం స్ఫూర్తిని ఇచ్చుకుందాం.
అందరికీ ఈ నవరాత్రులు, బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు!



**. డా హిప్నో పద్మ కమలాకర్**
**సైకాలజిస్ట్ %డ% హిప్నో థెరపిస్ట్**
**హైదరాబాద్ - 93900 44031**

# కొత్త భారతం కోసం ఏఐ పురోగతి శక్తివంతం

భారతదేశం ఎల్లప్పుడూ తన నిర్ణయాత్మక క్షణాలలో – ధైర్యంగా, స్థిరత్వంతో, మరియు 1.4 బిలియన్ కలలను ఒకచోట చేర్చే సమిష్టి ఆత్మతో ఎదిగింది. ఈ రోజు, మనం మరో రూపాంతరం యొక్క ఆరంభంలో ఉన్నాం. ఇది కేవలం మన ఆర్థిక వ్యవస్థను మాత్రమే కాక, మన విలువలు, గొంతు, మరియు ప్రపంచ వేదికపై మన దృష్టిని నిర్వచిస్తుంది. ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండటం నుండి వేగంగా %వి%1 ట్రిలియన్ డిజిటల్ శక్తి కేంద్రంగా మారుతున్న భారతదేశం యొక్క వృద్ధి కథ కేవలం సామర్థ్యం గురించి కాదు – ఇది ఉద్దేశం గురించి. అయితే, నిజమైన పురోగతి జిడిపిలో మాత్రమే కొలవబడదు. ఇది మనం ఎన్ని జీవితాలను ఉద్ధరిస్తామో, ఎన్ని అడ్డంకులను ఛేదిస్తామో, ఎన్ని భవిష్యత్తులను సురక్షితం చేస్తామో అనే వాటిలో కొలవబడుతుంది. 2047వ సంవత్సరం – మన స్వాతంత్ర్యం యొక్క శతాబ్ది వేడుకల వైపు చూస్తున్నప్పుడు – మనం కోరుకునే భవిష్యత్తును రూపొందించాలి. 2047 నాటికి అభివృద్ధి చెందిన, సంపన్న దేశంగా మారాలనే భారతదేశం యొక్క ఆకాంక్ష, “వికసిత్ భారత్ఏ2047” దృష్టిలో సాంకేతికతను ఈ రూపాంతరం యొక్క కేంద్రంగా ఉంచుతుంది. ఈ మార్పును నడిపించే ఒక శక్తివంతమైన శక్తి: కృత్రిమమేధస్సు

**భారతదేశంలో ఆవిష్కరణ సంస్కృతి :** ఇస్రో వంటి ప్రభుత్వ సంస్థలు శాస్త్రంలో జాతీయ ఆకాంక్షలు ఏమి సాధించగలవో చూపించాయి. ఆధార్ నుండి యుపిఐ వరకు భారతదేశం యొక్క డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలు సమగ్ర స్థాయిలో చేరికకు పునాది వేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ అయిన ఆధార్, ఒక బిలియన్ పౌరులకు ప్రభుత్వ సేవలకు అతుకులు లేని ప్రవేశాన్ని సాధ్యం చేసింది. ఆర్థిక ఏడాది 25 యొక్క మొదటి ఐదు నెలల్లోనే ₹101 లక్షల కోట్ల వ్యవహారాలతో యుపిఐ డిజిటల్ చెల్లింపులను రూపాంతరం చేసింది. ఇస్రో మరియు ఐఐటిల వంటి సంస్థలు, భారతదేశం నిర్మించినప్పుడు, ప్రపంచం ప్రయోజనం పొందుతుందని చూపించాయి. ఆరు ఒరిజినల్ ఐఐటిలు మాత్రమే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు %వి300–వి%400 బిలియన్లను సమకూర్చాయి కానీ ఇంకా ముఖ్యంగా, అవి భారతీయ వాస్తవాలలో రూట్ అయిన సమస్య పరిష్కార సంస్కృతిని సృష్టించాయి. ఈ వారసత్వం భారతదేశం యొక్క జ్ఞాన సృష్టిలో పెరుగుతున్న నాయకత్వంలో ప్రతిబింబిస్తుంది, పేటెంట్లు, పరిశోధన ఫలితాలు, మరియు ప్రపంచ విద్యా గుర్తింపులో స్థిరమైన పెరుగుదలతో. పేటెంట్ కోఆపరేషన్ ట్రీటీ ప్రకారం, ఐఐటిలు పేటెంట్ ఫైలింగ్లలో ప్రధాన సహకారులుగా స్థిరంగా ఎదుగుతున్నాయి, పరిశోధన మరియు ఆవిష్కరణలో వాటి పాత్రను చూపిస్తున్నాయి. 2015లో 81వ స్థానం నుండి 2024లో గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్లో 39వ స్థానానికి భారతదేశం దూసుకెళ్లడం ఈ ఊపును ప్రతిబింబిస్తుంది. స్టార్ట్–అప్ ఇండియా, డిజిటల్ ఇండియా, మరియు అటల్ ఇన్నోవేషన్ మిషన్ వంటి బలమైన విధానాలు మరియు చొరవల ద్వారా భారతదేశం వేగంగా ప్రపంచ ఆవిష్కరణ కేంద్రంగా ఉద్భవిస్తోంది. ఈ ఆవిష్కరణ సంస్కృతి భారతదేశం తన తదుపరి పెద్ద మార్పు . ఏఐ ను ఎలా సమీపిస్తుందనే దానికి పునాది వేస్తోంది.

**ఏఐ : భారతదేశం అవకాశ క్షణం :** ఏఐ ఒక దూరపు సరిహద్దు కాదు – ఇది ఇప్పటికే మనం ఎలా నేర్చుకుంటామో, వ్యవసాయం చేస్తామో, వైద్యం చేస్తామో, మరియు పరిపాలన చేస్తామో రూపాంతరం చేస్తోంది. కానీ దాని నిజమైన వాగ్దానం దానిని ఎలా ఉపయోగించుకుంటామనే దానిలో ఉంది. కేవలం ఉత్పత్తులను ఆప్టిమైజ్ చేయడానికి మాత్రమే కాదు, అసమానతలు, ప్రవేశం, మరియు అవకాశాలను సమగ్ర స్థాయిలో పరిష్కరించడానికి. వ్యవసాయం, మన ఆర్థిక వ్యవస్థ యొక్క వెన్నెముకను తీసుకోండి. అక్వాకనెక్ట్ మరియు ఫైల్లో వంటి స్టార్టప్లు %ఆూ×%ని ఉపయోగించి రైతులకు పంట దిగుబడిని మెరుగుపరచడానికి, నీటిని సమర్థవంతంగా నిర్వహించడానికి, మరియు ఖర్చులను తగ్గించడానికి సహాయపడుతున్నాయి – లక్షల మందికి ఆహార భద్రతను నిర్ధారిస్తున్నాయి. కిసాన్ ఈ–మిత్ర వంటి ప్రభుత్వ చొరవలు, బహుభాషా ఏఐ చాట్బాట్, వాతావరణ మార్పుల వల్ల పంట నష్టాన్ని తగ్గించడానికి రైతులకు సహాయపడుతున్నాయి. పెద్ద స్థాయి ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యాలు కూడా మార్పును తీసుకొస్తున్నాయి. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ మరియు ఏజెంట్ఫోర్స్తో కలిసి తన పునర్జనన వ్యవసాయ ఉద్యమాన్ని విస్తరించడానికి పనిచేస్తోంది. ఈ ప్రయత్నాలన్నీ వ్యవసాయ ఉత్పత్తి, స్థిరత్వం, మరియు సుస్థిరతను పెంచడానికి దోహదపడతాయి. వైద్య రంగంలో, ఎయిమ్స్ టెక్నాలజీ. ఏఐ ప్లాట్ఫారమ్ రోగ నిర్ధారణ ఖచ్చితత్వాన్ని మెరుగుపరుస్తుంది మరియు క్యాన్సర్ను ముందుగానే గుర్తించడానికి సహాయపడుతుంది, అదే సమయంలో వాధ్వానీ ఇన్స్టిట్యూట్ ఫర్ ఏఐ ఆరోగ్యం మరియు పారిశుధ్య సవాళ్లను పరిష్కరించడానికి నూతన పరిష్కారాలను అభివృద్ధి చేస్తుంది. ఏఐ –ఆధారిత దూర వైద్య సదుపాయాలు గ్రామీణ మరియు పట్టణ ఆరోగ్య సంరక్షణ మధ్య అంతరాన్ని తగ్గించగలవు, తద్వారా నాణ్యమైన వైద్య సంరక్షణకు ప్రవేశాన్ని మెరుగుపరుస్తాయి.

విద్యలో, ఏఐ భాషా అడ్డంకులను ఛేదించడానికి మరియు వ్యక్తిగతీకరించిన అభ్యాసాన్ని సమగ్ర స్థాయిలో అందించడానికి సహాయపడుతుంది. ఎంబైబ్ వంటి ప్లాట్ఫారమ్లు ఏఐ –ఆధారిత వ్యక్తిగతీకరించిన అభ్యాస అనుభవాలతో విద్యను విప్లవాత్మకంగా మార్చుతున్నాయి, అదే సమయంలో స్పీక్ఎక్స్ వృత్తిపరమైన నైపుణ్యాలను మరియు వ్యాపారాల కోసం సంభాషణ నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది, ఉద్యోగ సన్నద్ధత మరియు వృత్తిపరమైన అభివృద్ధిని పెంచుతుంది. ఆవిష్కరణ మరియు పరిపాలన యొక్క ఖండన వద్ద, ఏఐపౌర–కేంద్రీకృత సేవలను 24/7 సహాయం మరియు విధాన లోపాలను తెలివిగా గుర్తించడం ద్వారా సమగ్ర స్థాయిలో అందించడానికి ప్రభుత్వాలను సాధ్యం చేస్తుంది. ఈ ఉదాహరణలు కేవలం సాంకేతిక పురోగతి యొక్క రుజువు మాత్రమే కాదు – ఆవిష్కరణ ఉద్దేశంతో కలిసినప్పుడు ఏమి సాధ్యమో అనే చిహ్నాలులో నాయకత్వం వహించడానికి, మనం ఉద్దేశంతో నడపాలి నేను ఎల్లప్పుడూ విశ్వసిస్తాను, సానుభూతి మరియు ఉద్దేశంతో నిర్మించిన సాంకేతికత, భారతదేశం యొక్క అత్యంత కీలకమైన అభివృద్ధి సవాళ్లను పరిష్కరించడానికి ఒక శక్తివంతమైన శక్తిగా ఉంటుంది. కానీ ఆ దృష్టిని వాస్తవంగా మార్చడానికి, అది ప్రతి ఒక్కరికీ చేరాలి. అందుకే మన దృష్టి కేవలం ఆవిష్కరణకు మాత్రమే కాక, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, విధానం, మరియు అతి ముఖ్యంగా – విశ్వాసంలో పెట్టుబడులకు విస్తరించాలి. సమాచార సేకరణ, నిల్వ, మరియు విశ్లేషణ కోసం బలమైన వ్యవస్థలు అవసరం, ఇవి భారతదేశం %వి%1 ట్రిలియన్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మారాలనే ఆకాంక్షకు పునాదిగా ఉంటాయి. ఇది ముఖ్యంగా వ్యవసాయం, ఆరోగ్యం, మరియు విద్య వంటి కీలక రంగాలలో నిజం, ఇక్కడ ఇది తెలివైన విధాన నిర్మాణాన్ని నడిపిస్తుంది, సేవల అందింపును మెరుగుపరుస్తుంది, మరియు మరింత సమగ్రమైన వృద్ధిని సాధిస్తుంది చేస్తుంది. తన జనాభా లాభాన్ని నిజంగా ఉపయోగించుకోవడానికి, భారతదేశం సమగ్ర డిజిటల్ రూపాంతర ఎజెండాకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇది కేవలం తరువాతి తరాన్ని నైపుణ్యం చేయడం మాత్రమే కాక, ఏఐ మరియు స్వయంచాలనం ద్వారా మారుతున్న పని యొక్క పరిస్థితిని అర్థం చేసుకోవడం చేయడానికి మధ్య–వృత్తి నిపుణులను పునఃనైపుణ్యం చేయడాన్ని కూడా కలిగి ఉంటుంది. ఏఐ అక్షరాస్యత, డేటా నీతి, మరియు మానవ–ఏఐ సహకారంపై దృష్టి సారించడం ద్వారా, భారతదేశం సాంకేతికంగా నైపుణ్యం కలిగిన మరియు ఆవిష్కరణ మరియు వృద్ధిని నడిపించే సామర్థ్యం కలిగిన శ్రామిక శక్తిని సృష్టించగలదు. ఈ విధానం వివిధ నిపుణులను – కర్మాగార కార్మికుల నుండి నాణ్యత నియంత్రణ కోసం %ఆూ×%ని ఉపయోగించే వారు మరియు వ్యక్తిగతీకరించిన విద్య కోసం ఏఐ .ని ఉపయోగించే ఉపాధ్యాయుల వరకు – సాంకేతికతను నమ్మకంగా ఉపయోగించే వారిగా మార్చగలదు, తద్వారా తెలివైన యుగంలో భారతదేశం యొక్క విజయాన్ని నడిపిస్తుంది. ఇది కేవలం సాంకేతిక సవాలు మాత్రమే కాదు, సామాజిక ఆవశ్యకత అని మేము గుర్తిస్తాము. మానవ సామర్థ్యాన్ని మెరుగుపరిచే మరియు సమానత్వం, గౌరవం, మరియు న్యాయం యొక్క సూత్రాలను సమర్థించే %ఆూ×% వ్యవస్థలను సృష్టించడం మా లక్ష్యం. ఈ నిబద్ధతల ద్వారా, మేము బాధ్యతాయుతమైన %ఆూ×% అభివృద్ధి మరియు వినియోగానికి కొత్త ప్రమాణాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ కీలకమైన ప్రయత్నంలో మా భాగస్వాములు, వాటాదారులు, మరియు విస్తృత పరిశ్రమను మాతో చేరమని ఆహ్వానిస్తున్నాము. అయితే, ఇది సమీకరణంలో సగం మాత్రమే – నియంత్రణ నిర్మాణ ప్రణాళిక కూడా ఆవిష్కరణను ప్రోత్సహించడం మరియు అవసరమైన మార్గదర్శకాలు స్థాపించడం మధ్య సమతుల్యతను కొట్టడానికి అభివృద్ధి చెందాలి. చివరికి, %ఆూ×% అవలంబన యొక్క నిజమైన కరెన్సీ విశ్వాసంబీ దాని లేకపోతే, అత్యంత అధునాతన వ్యవస్థలు కూడా సమగ్ర స్థాయి మరియు అర్థవంతమైన ప్రభావాన్ని సాధించడంలో విఫలమవుతాయిభారతదేశం యొక్క స్వర్ణ యుగం చేరువలో ఉంది మన స్వాతంత్ర్యం యొక్క శతాబ్ది వైపు మనం ముందుకు సాగుతున్నప్పుడు, భారతదేశం యొక్క అతిపెద్ద అవకాశం సాంకేతికత మానవత్వాన్ని ఉద్ధరించే భవిష్యత్తును నిర్మించడంలో ఉంది. ప్రభుత్వ పాఠశాలలో ఒక అమ్మాయి, కరువు–పీడిత జిల్లాలో ఒక రైతు, మరియు ఒక గ్రామీణ గ్రామంలో ఒక రోగి అందరూ మన నగరాలను శక్తివంతం చేసే అదే ఆవిష్కరణ నుండి ప్రయోజనం పొందగలిగే భవిష్యత్తు. ఇది దూరపు కల కాదు. %ఆూ×%ని మన మిత్రుడిగా, మరియు చేరికను మన మార్గదర్శక సూత్రంగా ఉపయోగించడం ద్వారా, మనం ప్రతి భారతీయుడికి పురోగతి ఎలా ఉంటుందో నిర్వచించగలము. డిజిటల్ ఇండియాను మాత్రమే కాక, సమాన, తెలివైన, మరియు సాధికారత కలిగిన భారతదేశాన్ని నిర్మించడానికి కట్టుబడదాం. సాంకేతికత ప్రతి పౌరుడికి సేవ చేసే దేశం. పురోగతి ఉద్దేశంతో నడిచే భవిష్యత్తు. పునాది వేయబడింది. ఆకాంక్ష స్పష్టంగా ఉంది. ఇప్పుడు నిర్మించే సమయం. ఈందుతుంది కచ్చితంగా...



**అరుంధతి భట్టాచార్య,**
**అధ్యక్షురాలు**
**మరియు సిఈఓ, ే**
**సల్స్ ఫోర్స్**
**దక్షిణ ఆసియా**

సూర్య
www.suryaa.com
21.9.2025
ఆదివారం అనుబంధం

### బాధ్యతాయుత పర్యాటకంతో...

# ప్రపంచాన్ని మార్చండి

**సంవత్సరానికి ఒకసారి, మీరు ఇంతకు ముందెన్నడూ వెళ్లని ప్రదేశానికి వెళ్ళండి" –దలైలామా**

**"ప్రపంచం ఒక పుస్తకం, మరియు ప్రయాణించని వారు ఒక పేజీని మాత్రమే చదువుతారు" – సెయింట్ అగస్టిన్**

**"యాత్రికుడు అతను చూసేదాన్ని చూస్తాడు. పర్యాటకుడు అతను చూడటానికి వచ్చినదాన్ని చూస్తాడు" –జి.కె.చెస్టర్టన్**

"మీరు ఎక్కడికి వెళుతున్నారో మీకు తెలియకపోయినా గొప్ప జ్ఞాపకాలు ప్రయాణం ద్వారా జరుగుతాయి" –

"పర్యటనలు మరియు ప్రయాణాలు మొదట మిమ్మల్ని మాటాడిస్తాయి , ఆపై మిమ్మల్ని కథకుడిగా మారుస్తాయి"

స్థలం యొక్క ప్రయాణం మరియు మార్పు మనసుకు కొత్త శక్తిని ఇస్తుంది.నిజమే మనం మళ్ళీ మళ్ళీ వెళ్లలేని ప్రదేశానికి సైతంమన మనసు పరుగెత్తి ఆ అనుభవాలని నెమరువేసుకొని, ఉల్లాసం తో గంతులు వేస్తోంది.

ప్రతినిత్యం మనం చూసే ప్రదేశాలు తిరిగే ప్రదేశాలు అదే చోట కదలకుండా ఉంటె సంవత్సరాలు గడిచేకొద్దీ ఒకలాటి భావన ఎదో తెలీని అసంతృప్తి జీవితం ఒక రొటీన్ అనిపించి ఇక ఈ జీవితం ఇంతేనా ... ఇంకేం లేదా అనిపిస్తుంది. జీవిత ప్రయాణం లో కూడా అప్పుడప్పుడు కాస్త విరామం అనేది ఉండాలి. ఈ రోజుల్లో ఉమ్మడి కుటుంబాలు కావు కదా, అందరు వృత్తిరీత్యా బిజీ గా వాళ్ళ కుటుంబంతో ఎక్కడెక్కడో ఉ ంటున్నారు. పిల్లలు కూడా చదువులు ప్రైవేట్స్ పోటీ ప్రపంచం లో రాత్రి పగలు పరుగులు, తల్లి తండ్రి పిల్లలు కలిసి అదే ఇంట్లో గంట గడిపే సమయం లేదు, ఉన్నా అందరు ఎదో పరీక్షకి ప్రేపరే అవుతున్నంత సీరియస్ గా ఇంట్లో ఉన్నంతసేపు ఆ ఫేస్బుక్, వాట్సాప్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్, మెసెంజర్ నెట్ తో బిజీ ప్రతీ ఒక్కరికి ఏవో చికాకులు, బాధ్యతలు, దానితో ఎవేవో కష్టాలుండొచ్చు. వాటన్నిటి నుంచి మనసు ప్రశాంతత పొందాలంటే ... డైలీ రొటీన్ నుంచి రిఫ్రెష్ కావాలంటే ఒక కొత్త ప్రదేశం చూడాలి. ఒక చిన్న టూర్ వేయాలి కదా.. నిరంతరం యంత్రాలు లా పనిచేస్తూ ఈ యాంత్రికజీవనం లో యంత్రాలే మనని నియంత్రిస్తే ఎలా మనల్ని? ఒక్కసారి ఆలోచిస్తే????

నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవం. ఏదైనా కొత్త ప్రదేశానికి వెళ్తే అక్కడి అందాలు చూసి మనం మానసిక ఆహ్లాదం పొందడం ఎన్నో కొత్త వింత విషయాలు నేర్చుకోవచ్చు కూడా. అక్కడి మనుషులు, వారి సంస్కృతి, సంప్రదాయాలు, జీవనోపాధి ఆహారవిహారాలు, ఎలా సంపాదిస్తున్నారు? ఎలా బతుకుతున్నారు.? ఈ చక్కాని చిన్న ప్రయాణం మనపై ఎలాంటి మంచి ప్రభావం చూపింది? అనే ఉ ద్దేశ్యాలతో ప్రతీ ఏడాది సెప్టెంబర్ 27ను ప్రపంచ పర్యాటక దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్ధం చేసుకోవాలంటే పర్యాటకం ఒక్కటే మార్గం అనే మాట బహాళ ప్రాచుర్యం పొందింది

ప్రపంచ పర్యాటక దినోత్సవంపుట్టు పూర్వోత్తరాలు – 1980 నుండి ప్రతి సంవత్సరం, ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ (%ఖచీఔొ%) సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంది. "మీరు ఎక్కడ ప్రయాణించినా ప్రకృతిని, మీ సంస్కృతిని మరియు మీ హోస్ట్ను గౌరవించడం గుర్తుంచుకోండి " %ఖచీఔొ% సెక్రటరీ జనరల్ చేసిన ఈ మాటలు 'ప్రపంచ పర్యాటక దినోత్సవం' యొక్క సారాన్ని సూచిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ప్రజలు ఈ రోజు యొక్కప్రత్యేకత గుర్తించి, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న జరుపుకుంటారు. ఈ రోజు పర్యాటక పాత్ర గురించి అవగాహన పెంచడంబీ అంతర్జాతీయ సమాజంలో మరియు ప్రపంచవ్యాప్తంగా సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మరియు ఆర్థిక విలువలను ఇది ఎలా ప్రభావితం చేస్తుందో ప్రదర్శించడం.యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ వారు మొదటిసారిగా 1980లో 'ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని' ఒక్కో సంవత్సరం ఒక్కో కాన్సెప్ట్తో నిర్వహిస్తున్నారు.




పర్యాటక రంగంలో సుస్థిర పరివర్తన అంటే పర్యాటకులకు ఆహ్లాదాన్ని, ప్రయోజనాలను అందిస్తూనే, ఆ ప్రాంత పర్యావరణాన్ని, స్థానిక సంస్కృతిని, ఆర్థిక వ్యవస్థను భవిష్యత్తుకు భద్రంగా ఉంచేలా పర్యాటక కార్యకలాపాలను మార్చడం. ఖ ఇది 2025 థీమ్ పర్యాటకాన్ని ప్రోత్సహించడం ఒక దేశం యొక్క ఎగుమతులు పెంచడానికి ఉత్తవ–ంమైన మార్గాలలో ఒకటి, మరియు దేశ ఆదాయానికి పర్యాటకం ఎంతో దోహదపడుతుందని మనకు తెలుసు. అలాగే, ప్రభుత్వం ఈ ఆదాయాన్ని దేశ అభివృద్ధికి, ఉపయోగిస్తుంది. అదేవిధంగా, వారు ఆనకట్టలు, వన్యప్రాణుల అభయారణ్యాలు, జాతీయ ఉద్యానవనాలు, చౌల్ట్రీలు మరియు మరెన్నో నిర్మిస్తారు.

పర్యాటకం ప్రభుత్వానికి మాత్రమే కాకుండా, స్థానికంగా నివసించే ప్రజలకు కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. ఇది స్థానిక ప్రజలకు వ్యాపారంతో పాటు ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తుంది, ఇది చివరికి ప్రభుత్వానికి ఆదాయాన్ని సంపాదించడానికి సహాయపడుతుంది. మీరు విభిన్న సంస్కృతి మరియు జీవనశైలిని కలిగి ఉన్న వేర్వేరు ప్రదేశాలకు ప్రయాణించేటప్పుడు ప్రయాణం జీవితానికి రుచిని ఇస్తుంది. అలాగే, స్థలం యొక్క సంస్కృతి మరియు సంప్రదాయం గురించి తెలుసుకోవడానికి ఇది సులభమైన మార్గం. అంతేకాకుడా, అనేక ప్రాం తాలకు, పర్యాటకం వారి ప్రధాన ఆదాయ వనరు.అసలు పర్యాటకం ఒక అందమైన అనుభవం మరియు ఆనందం కోసం ఒక యాత్రగా నిర్వచించవచ్చు. పర్యాటకం అంటే వినోదం, సాహసాలు, ఆసక్తికరమైన, మనోహరమైన కార్యకలాపాల కోసం చిరస్మరణీయ దృశ్యాలు మరియు ఆసక్తిగల శిబిరాల కోసం ప్రయాణించే వ్యక్తులు. వినోదం కోసం ప్రయాణించే వారిని "పర్యాటకులు" అంటారు. చాలా మంది పర్యాటకులు బస చేసే ప్రదేశాలను "రిసార్ట్స్" అంటారు. పర్యాటకం కోసం ప్రజలు వెళ్ళే ప్రదేశాలను పర్యాటక ప్రదేశాలు అంటారు.

ప్రజలు పర్యాటకంగా ప్రయాణించడానికి అనేక కారణాలు ఉన్నాయి కొంతమంది నగరం లేదా దేశం యొక్క చరిత్ర లేదా సంస్కృతి గురించి తెలుసుకోవడానికి లేదా అక్కడ నివసించే వ్యక్తుల గురించి లేదా వారి పూర్వీకుల గురించి తెలుసుకోవడానికి ప్రయాణం చేస్తారు.

చల్లని ప్రదేశాల ప్రజలు కొన్నిసార్లు వేడి ఎండలో విశ్రాంతి తీసుకోవటానికి ఇష్టపడతారు. వాతావరణం మారుతుంది. భక్తి యాత్రా ప్రదేశాలలో నిజంగా ఆసక్తి ఉన్న కొంతమంది పర్యాటకులు. దేవాలయాలు మరియు ఆధ్యాత్మిక పర్యటనల ఎంపిక ప్రకారం స్నేహపూర్వక లేదా వయస్సు సమూహ పర్యాటకులుగా వెళ్లే కొన్ని సమూహాలు. కొంతమంది క్లైయిమ్బింగ్స్, సాహసోపేత వంటి కార్యకలాపాలను ఇంట్లో చేయలేరు. ప్రజలు కొన్నిసార్లు ఇతర నగరం లేదా రాష్ట్రం లేదా దేశంలోని స్నేహితులు మరియు కుటుంబ సభ్యులను సందర్శిస్తారు.

చివరగా, కొంతమంది దృశ్యంలో మార్పును ఆనందిస్తారు. నగర ప్రజలు అడవులు లేదా ఎడారులకు వెళతారు, మరియు దీనికి విరుద్ధంగా.పర్యాటకం, మరోవైపు, వినోద ప్రయోజనాల కోసం ఒక వ్యక్తి యొక్క కదలికను సూచిస్తుంది. పర్యాటకం అంటే ప్రజలు తమ సాధారణ వాతావరణానికి వెలుపల ప్రదేశాలకు ప్రయాణించడం మరియు విశ్రాంతి, వ్యాపారం లేదా ఇతర ప్రయోజనాల కోసం వరుసగా ఒకటి కంటే ఎక్కువ సంవత్సరాలు కాదు. కొన్ని ప్రజలు ప్రయాణ మరియు పర్యాటకాన్ని వారి అభిరుచిగా ఎంచుకుంటారు. ప్రజలు వారి ఆనందం లేదా కొన్ని వ్యాపార విషయాల కోసం కూడా ప్రయాణిస్తారు.

మన ప్రభుత్వాలు కూడా చాల చక్కగా తమవంతు టూరిజం అభివృద్ధి కోసం ఎన్నో ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ముఖ్యముగా విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు ఎన్నోరకాలుగా స్వాగతం పలుకుతోంది. అయితే ఒకదేశానికి చెందే ఎన్నో ప్రత్యేక విశేషాలను మరో దేశానికి చెందిన వారు స్వేచ్ఛగా వచ్చి చూసేలా వారికి ఎన్నో విధాలుగా మన ప్రభుత్వాలు అవకాశం కల్పిస్తున్నాయి .మన దేశంలో ఉన్నన్ని ఆధ్యాత్మిక కేంద్రాలు సహజ పర్యాటక ప్రాంతాలు మరే దేశంలోనూ లేవంటే అతిశయోక్తి కాదు. ఆధ్యాత్మికత, విహార, చారిత్రాత్మక, నదులు, బీచ్ లు, అరణ్యాలు, శక్తిపీఠాలు, కట్టడాలు, ఎన్ని చెప్పిన తక్కువే మన దేశ సంపద. చూడాలి కానీ సమయం సరిపోదు. చాలా మంది ఫారిన్ వెళ్లి నెలలు గడపటానికి ఇష్టపడ్డట్టుగా ఇండియాలో చాలా విలువైన ప్రదేశాలు చూడటానికి సమయం సరిపోలేదని,ఆసక్తిలేదనిచె ప్పేవారిని చూస్తున్నాం.

మనదేశ వారసత్వ సంపద లైన సహజ అందాలు, సాంస్కృతిక వైభవ ప్రదేశాలలో ఇండియా అద్వితీయం. ఇండియా లో విదేశీ పర్యటనదిన దినాభివృద్ధి చెందుతోంది. ఇంకుకు కారణం ఇండియా లో అనేక గుర్తింపు పొందిన ప్రపంచ వారసత్వ ప్రదేశాలు ఉండటమే. ఈ ప్రదేశాలను ఐక్యరాజ్య సమితి లోని ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ మరియు కల్చరల్ సంస్థ (యునెస్కో) గుర్తింపు నిచ్చింది. ప్రదేశాలలో మచ్చుకి కొన్ని, ఆగ్రా ఫోర్ట్, తాజమహల్ (7 వండర్స్ లో ఒకటి ), ఢిల్లీ లో రెడ్ ఫోర్ట్, హుమాయూన్ టొంబ్స్, జైపూర్, మహారాష్ట్ర లో ఎలెఫెంటా కేవ్స్, ఛత్రపతి శివాజీ టెర్మినస్, అజంతా ఎల్లోరా కేవ్స్, అటు హంపి కర్ణాటక,కోణార్క్ సూర్య టెంపుల్, ఖజురహో మధ్యప్రదేశ్, బెంగాల్ లో నేషనల్ పార్క్, గోవా లో, బోధగయ, బీహార్, మహాబలిపురం తమిళనాడు, ఇలా చెప్తూ పోతే ఎన్నెన్నో అద్భుతాలు. ఇవే కాకుండా గుడులు, నదులు, అందరికీ న్సే యాత్ర ప్రదేశాలు... కేరళ అందాలు. మనసుకి ఆహ్లాదపరిచే అరేబియన్ సముద్రాలూ.

దీన్నిబట్టి కనీసం వీలైనపుడల్లా మానసిక ఉత్సాహానికి మీకు వీలైన ప్రదేశాలను ఒక్కసారైనా కుటుంబ సమేతంగా చూసి కుటుంబం తో మనసా రాగడిపి ఇంకోచికాకులకు తావివ్వక ఆ యంత్రాలకి సెల విచ్చి యాంత్రిక జీవం నుండీ బయటకు వచ్చి సంతోషంగా ఆ ప్రకృతిని ఆరాధించి ఆస్వాదిస్తే ... అందులో కలిగే అనందం జీవి తాం తం గుర్తుండిపోయే మధుర్జ్ఞపకంగా నిలిచిపోతుంది కదా?? ప్రయా ణం చేయండి ఎందుకంటే డబ్బు తిరిగి వస్తుంది, సమయం తిరిగి రాదు ""అన్వేషించడానికి ప్రపంచం మీదే" .... అవును నిజంప్రపంచవ్యాప్తంగా పర్యాటక రంగం ఎంతో అభివృద్ధి చెందుతూ వస్తోంది. ఎన్నో అపురూపమైన, అద్భుతమైన ప్రాంతాలు పర్యాటకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. అందువల్లే దేశాలకు పర్యాటక రంగం ఎక్కువ ఆదాయం తెచ్చిపెడుతోంది. మన భారతదేశం కూడా కొన్నేళ్లుగా టూరిజంను బాగా ప్రోత్సహిస్తూ వస్తోంది ఆదాయపరం గా కూడా.

"పర్యాటకం నా ఆశయం ప్రయాణం నా అభిరుచి"

"ఉద్వేగ భరితమైన యాత్రికురాలి గా%ొొ% నేను ఎల్లప్పుడూ నా కలల గమ్యస్థానాలను పంచుకుంటాను"

**–డా. ఈడ్పుగంటి పద్మజారాణి**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

సూర్య
www.suryaa.com
21.9.2025

# కోరిన కోర్కెలు తీర్చే
# కోటదుర్గమ్మ



**ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండలో వెలసిన వెలసిన ఉత్తరాంధ్ర కొంగుబంగారమైన శ్రీ శ్రీ కోట దుర్గ అమ్మవారి దేవాలయం చాలా పురాతనమైనది. ఎవరో ప్రతిష్ట చేసింది కాదు.. రాజుల కాలం నుంచి పూజిస్తూ ఉండేవారు. శ్రీకాకుళం జిల్లాలోని పాలకొండ పట్టణం కేంద్రం లో వెలసిన కోటదుర్గ అమ్మ వారి దేవాలయం ఎంతో శక్తివంతమైన మరియూ మహిమన్వితమైన క్షేత్రం . బక్తుల కోరికలు తీర్చే కొంగ బంగారం అమ్మమ వారి దేవాలయం చాలా పురాతనమైనది. ఎవరో ప్రతిష్ట చేసింది కాదు. రాజుల కాలం నుంచి పూజిస్తూ ఉండేవారు. అంతటి విశిష్టత కలిగిన ఈ అమ్మవారి గురించి తెలుసుకుందాం.**

ప్రస్తుతం ఉన్న ఈ పాలకొండ ప్రాంతం పూర్వం ఒక కొండ ప్రాంతంగా ఉండేది. ఇప్పుడు అమ్మవారి గుడి ఉన్న ప్రదేశంలో రాజుల కోట ఉండేది. ఈ కోటలో సవర రాజులు అమ్మవారిని కొలిచేవారు. 1800 సంవత్సరం చివరలో సవరరాజులు వారిలో ఏర్పడిన అంతర్గత గొడవలతో ఈ కోటను ఖాళీ చేసి వెళ్లిపోవలసి వచ్చింది. అప్పటినుండి ఈ కోట శిథిలావస్థకు చేరుకొని ఉండటంతో అమ్మవారికి పూజలు చేసేవారు ఎవరూ లేకపోవడం, కోటలో ఏదో అద్భుత శక్తి ఉంది, వెళ్ళినవారిని తినేస్తుంది అనే మూఢనమ్మకం ప్రచారం జనాల్లో ఉండేది.!

1943 ప్రాంతంలో పర్లాకిమిడికి చెందిన కృష్ణ వల్లభ దాస్ అనే ఒక బ్రాహ్మణుడి కలలో అమ్మవారు కనిపించి "నేను పాలకొండలో పలాన ప్రదేశంలో ఉన్నాను. నన్ను వెలికి తీసి పూజలు చేయమని" చెప్పిందంట. అది విన్న బ్రాహ్మణుడు ఎడ్ల బండి మీద పాలకొండ చేరుకుని గ్రామంలో ఉన్న పెద్దవారిని కలిసి "నాకు కలలో అమ్మవారు కనిపించారు. శక్తి స్వరూపిణైనా అమ్మ ఈ పాలకొండ కోటలో ఉంది. పూజలు నోచుకోకుండా ఉంది. నేను వెళ్లి చూసి అమ్మవారిని పూజలు చేయాలనుకుంటున్నాను" అని చెప్పారు.

బ్రాహ్మణుడు వెంట మరో నలుగురు అంటే ఐదు మంది కోటలోకి వెళ్ళగా కోటలో ఒక మూలన 5 శిల రాళ్లు ఉన్నాయి. ఈ శిలా రాళ్లనే అమ్మవారిగా పూజించి రాజులు అభిషేకాలు చేసేవారు. మళ్లీ వీటికి పూజలు స్టార్ట్ అయ్యాయి. ఈ కోట దుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రావణమాసం నెల రోజుల పాటు అమ్మవారికి కుంకుమభిషేకం జరుగుతుంది. దసరా మొదటి రోజు అమ్మవారి నిజరూప దర్శనం ఉంటుందన్నారు. ఈ రోజు దర్శనం చేసుకుంటే సంవత్సరం మొత్తం అమ్మవారిని దర్శనం చేసుకున్నంత ఫలితం లభిస్తూ ఉంటుందని భక్తుల నమ్మకం.!

పాలకొండలో ఉండే ప్రజలకు వారింట్లో ఎటువంటి శుభకార్యం మొదలు పెట్టాలన్నా, ఎవరికైనా ఉద్యోగం వచ్చినా, సంతానం కలిగినా, కొత్తగా ఏదైనా పని ప్రారంభించాలి అనుకున్నా, వ్యాపారం చేయాలన్నా మొదటగా కోట దుర్గ అమ్మవారికి మొక్కు చెల్లించిన తరువాత మాత్రమే పూజా కార్యక్రమం ప్రారంభిస్తారు ఇక్కడి ప్రజలు.

**పాలకొండ సంస్థాన చరిత్ర :-**

నాటి మద్రాసు ప్రెసిడెన్సీ యందు వైజాగపటం జిల్లా యందు సిక్కోలు ప్రాంతమునందు కొండజమీందారులతొ పాలకొండ సంస్థానము కూడా ప్రాచీనమైనదే. 108 జిరాయితీ గ్రామములు, 68 వ్యవసాయ గ్రామములు,49 అగ్రహారములు విస్తీర్ణము కలిగినది .వీరు విజయనగర సంస్థానమునకు లోబడి యుండి యుద్ధ సమయంలో సహకరించుటయే కాకుండా సాలునకు 52 వేల రూపాయలు కప్పము కూడా చెల్లించేవారు.

ఈ సంస్థానము కూడా జయపుర పాలకులు రూపొందించినదే. ఈ సంస్థానము ఏ చెడు ఘడియలు యందు అవతరించినదొ కానీ అనేక అరిష్టములు ఆవరించి పీడించి అంతరింప చేసెను. ఏ పాలకులు పట్టుమని పది సంవత్సరములు పాలించలేకపోయెను. పాలించిన కాలమున పరిసర రాజ్యములతొ కలహములు , కుటుంబ కలహములు కలిసి చుట్టుముట్టి పాలకొండ సంస్థానమును భ్రష్టు పట్టించెను. పాలకొండ సంస్థాన పాలకులు కోదు లేక జాతాపు అను కొండజాతి వారు. జయపుర సంస్థానమును పాలకులు రాజా విశ్వంభరదేవు ( 1672 -1676 ) గారు ఈ కుటుంబము వారి మూలపురుషుడు అయిన దన్నాయి అనువారి కుమారుని నరేంద్రనాయుడు అను బిరుద ముతొ పాలకొండ, వీరఘట్టములకు జమీందారులు. ఈయన విలువిద్యయందు ఏకలవ్యునికి మించినవారని అందురు. కొండజమీందారులలొ తిరుగుబాటుదారులను అణిచివేత యందు విజయనగర పూసపాటి వారి పక్షము వహించుట వలన వీరు తిరుగుబాటుదారులతొ చేరలేదు.

కానీ 1794 లొ పాలకొండ జమీందారు విజయరామరాజు విదేశీ ప్రభుత్వముపై కుట్రలు చేయుటవలన అధికారమునుండి తప్పించి ఈయన కుమారుడైన సీతారామరాజు నకు సంస్థాన భాద్యతలను 1796 లొ అప్పగించారు . ఈయన 1798 లొ మరణించుటవలన సోదరుడైన వెంకటపతిరాజునకు జమీందారీ సంక్రమించినది. పదవీభ్రష్టులైన విజయరామరాజు కొంత సేనను ప్రోగుచేసి వీరఘట్టము కేంద్రముగా చేసుకొని అరాచకచర్యలను చేయుచూ విదేశీ సేనలకు చిక్కకుండా అటవీప్రాంతంలో సంచరించెను.

విజయరామరాజు కొరకు విదేశీ సేనలు గాలింపు చర్యలు తీవ్రమగుటవలన నాగాపురము నకు పారిపోయారు. ఆసమయంలో వెంకటపతిరాజునకు కేవలం తొమ్మిది సంవత్సరాల వయస్సు మాత్రమే. అందువలన దీవానుగారయిన ఎల్లుమహంతి పరశురామపాత్రుడు సంస్థాన బాధ్యతలు నిర్వహించారు. 1803 లొ వెంకటపతిరాజునకు పూర్తి బాధ్యత చేపట్టారు కానీ వెంకటపతిరాజునకు వ్యసనాలకు దుబారా ఖర్చులు చేయుటవలన వార్షిక కప్పము చెల్లించలేక తరచుగా సంస్థానము జప్తులు జరుగుట దీవానుగారు జామీను వహించి జప్తునుండి ముక్తి కలుగుట జరుగుతుండేవి.



సూర్య నేటి దినపత్రిక www.suryaa.com
ఆదివారం అనుబంధం
21.9.2025

ఇందువలన భేదాభిప్రాయాలు కలుచుండెడివి. విశ్వాన పాత్రుడయిన దీవానును జగన్నాథపాత్రుడను ఆయన సోదరుని వెంకటరాయుడను మేనల్లుడు పాపారాయుడు సాయుధ సేనతొ వచ్చి 1828 లొ హత్య చేశారు. అక్కడితో రాజగు వెంకటపతిరాజునకు జమీందారీపై పట్టు కొల్పోయారు. తిరుగుబాటుదారులు , దోపిడీదారులు రెచ్చిపోయారు. ప్రజలు మొండికెత్తారు. ఇలాంటి పరిస్థితుల్లో వెంకటపతిరాజు అక్టోబరు 1828 లొ మరణించారు. వెంకటపతిరాజునకు ఎనిమిది మంది భార్యలు. ముగ్గురు కుమారులు ముగ్గురు కుమార్తెలు.





పెద్దలక్ష్మీనరసయ్య పట్టమహిషి తాళికట్టిన భార్య. ఈమెకు సంతతి లేదు. ఇతరులు పెద్దజగ్గయ్య అను వేశ్య ఈమె పుత్రుడు కూర్మరాజనరేంద్రరావు. చిన్నజగ్గయ్య కుమారుడు విజయ రామరాజు. వెంకటలక్ష్మయ్య కుమారుడు నీలాద్రిరాజునరేంద్రరావు. ఇతర భార్యలు సీతయ్య , చామలయ్య ,సుందరయ్య ,సుభద్రయ్య. వెంకటపతిరాజు మరణంతో సంస్థానాధిపత్యమునకు వివాదములు ప్రారంభమయ్యాయి. మైనరగు కూర్మరాజనరేంద్రరావుని వారసునిగా 1829 లొ కంపెనీ వారు గుర్తించి రాజాగారి వితంతు భార్యయగు చామలయ్యను ఎష్టేటు మేనేజర్‌గా నియమించి ప్రభుత్వ పర్యవేక్షణ లోనికి వచ్చినది. కానీ మైనరు జమీందారగు కూర్మరాజనరేంద్రరావు మరియు మేనేజరగు చామలయ్య మధ్య సఖ్యత లేదు. మిగిలిన భార్యల మధ్యకూడా సఖ్యత లేక ఎవరికివారు తమతమ కూటములు ఏర్పరుచుకొని వివాదములకు కారణభూతులయ్యారు.

తదుపరి మైనరగు కూర్మరాజు జమీందారునకు పద్మనాభాచార్యులను సంరక్షకునిగా నియమించారు కానీ వీరియొక్క అంతఃకలహములు పరాకాష్ట పొంది సంస్థానమునందు పూర్తిగా అల్లర్లు అరాచకములు అధికమయ్యాయి. 1831లొ కూర్మరాజు మేజరు అయినప్పటికి 93 వేల రూపాయలు కప్పము బకాయిలు ఉన్నాయి. కుట్రలు కుతంత్రాలు పెచ్చుమీరాయి. 1837 లొ కూర్మరాజును జమీందారీ నుండి తప్పించి 1846 వరకూ కలెక్టర్ అజమాయిషీలొ జమీందారీ పాలన సాగింది. తదుపరి జమీందారీని అర్బుత్ నాట్ కంపెనీకి కవులునకు ఇచ్చారు మరికొంతకాలానికి ప్రభుత్వ పరమైనది. బ్రిటిష్ కంపెనీ వారు పాలకొండ జమీందారీ కుటుంబమునందు ముఖ్యపరివారమును ఖైదుచేసి రాయవేలూరు కొటయందు నిర్బంధించారు. కూర్మరాజు నకు మరణశిక్ష విదించారు కానీ తదుపరి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఆయన తల్లి పెద్దజగ్గయ్యను గుత్తి కోటయందు ఖైదీ చేశారు. విజయరామరాజు ఇతరులను రాయవేలూరు యందు ఖైదు చేశారు.

1843లొ కూర్మరాజు గుత్తి కోటయందు మరణించారు.

1844 లొ నీలాద్రిరాజు రాయవేలూరు యందు మరణించారు. 1869 లొ మద్రాసు గవర్నర్ రాయవేలూరు సందర్శించినప్పుడు పాలకొండ కుటుంబ సభ్యులను పరామర్శించి విజయరామరాజును విడుదల చేసి కృష్ణానదీ తీరమునందు నివాసం చేయవచ్చునని ఉత్తర్వులు జారీ చేశారు. కానీ విజయరామరాజు ఆయన సవతి తల్లి సుభద్రయ్య, సవతి చెల్లెలు చంద్రయ్యమ్మ కూడా ఉన్నారు. కంపెనీ వారు నెలకు 17 రూపాయలనుండి 250 రూపాయలు వరకూ పెంచారు. పాలకొండ శేష జమీందారీ సభ్యులు ఇరవై శతాబ్దం వెలుగు చూడక రాయవేలూరు కోటయందు వీరి వంశము అంతరించింది.






## సాహిత్యపోషణము



పదునెనిమిదవ శతాబ్దిలో పాలకొండను పాలించిన రామభద్ర రాజు సాహిత్యపోషకుఁడు. పురిజాల లక్ష్మీనారాయణ దాస కవి రచించిన పారిజాత మను యక్షగానకృతి రామభద్రరాజునకుఁ గృతి యీఁబడినది. కవి కాశ్యప గోత్రుఁడు, పాపయరాజామాత్య పౌత్రుఁడు, అనంతమాందానాగయామాత్యుల పుత్రుఁడు, తిరుమల తాతాచార్యుల శిష్యుఁడు, వేంకటేశ్వర వరప్రసాదలబ్ధి కవితావైభవుఁడగు నీ కవి

'పాలకొండాన్వయుఁడు రామభద్రనృపతి నన్నుఁదగి నట్టి సంభావనలను దనిపి కృష్ణునకుఁదారిజాత మంకిత మొనర్చి చెప్పుమన యక్షగాన మేఁజేసి తిట్లు' అని కృత్యవతరణికలో నేతద్గ్రంథావతరణగాథను వివరించినాఁడు.

క్షీరగిరి రామభద్ర నృపతి ప్రేరణమున రచితమైన యీకృతీ అముద్రితము. ప్రాచ్య లిఖితపుస్త కథాండాగారమున దీని తాళపత్రప్రతి ఆర్.నం. 438 గా నున్నది ఇందన్యదేశ్యములు కొల్లలుగా నుపయుక్తము లయియున్నవి.

అడిదము సూరకవి చాటువులలో ఈ రామభద్రనృపతి బహు వారములు బేర్కొనఁ బడినాఁడు. సూరకవి చాటువులు కొన్ని. సస్యశ్యామలమగు పాలకొండ సీమను గుఱించి సూరకవి చెప్పిన పద్యమిది: క్షేమాకర్ణ వికీర్ణ నామములు నక్షీణేక్షుకంఫొటనీ
స్తోమంబుల్ బహుశాలిధాన్యతతు లెచ్చోటన్ నదీమాతృక
గ్రామంబుల్ బహుళాగ్రహారము లనేకంబులు ధరన్ జూడఁగా
క్షామంబన్నది లేదు క్షీరగిరిదేశంబందు నెందేనియున్'
ంచాటుపద్మమణిమంజరి, వు. 40. ....

మన్నె దేశముల్ దిరిగి సమస్త వస్తువులు దెచ్చి భుజించు" చుండిన అడిదము సూరకవి అడుగు పెట్టని మన్నెదేశ మానాఁడులేదు.

సూరకవి పాలకొండ ప్రభువు రామభద్రనృపుని గుఱించిచెప్పిన చాటువులు :

'రాజా జారుఁడు, మంత్రి నిర్దయుఁడు, నీ రాష్ట్రంబులోఁబెద్దలా కోఁజుల్ కొండలు, జీవహింసకును సంకోచింప, రెవ్వారికిన్ దాజీ మీయరు పాలకొండపురిలో దాక్షిణ్య శూన్యత్వ మీ ఫాజీ పట్టణమేల వచ్చితిని నా పాపంబు సర్వేశ్వరా' ంపైది, పుటలు 39, 40.

ఇఁక పాలకొండ పాలకుని పరివారమును గుఱించి చెప్పిన పద్యము :"నరసింగుండును వెంకుపాత్రుఁడును గృష్ణాపాత్రుఁడున్
నాయుఁడున్ శరభాపాత్రుఁడు పాలకొండ ధరణీ
సామ్రాజ్యదౌరేయులై ధర వర్ధిల్లెడు
రామభద్రనృపు నాస్థానంబునం
బంచముల్ చిరకాలంబుగ
వీరి వెంటఁ దిరుగన్ జీ
చీ మనంబొప్పునే"
–పైది,



నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

21.9.2025

# నవదుర్గ దేవీ ఆరాధన

## : ఆధ్యాత్మిక వృద్ధికి మరియు స్వీయ - ఆవిష్కరణకు మార్గం



నవరాత్రి పండుగ సమయంలో నవదుర్గ, తొమ్మిది రూపాలు, పూజించబడతాయి. దేవత యొక్క ప్రతి రూపం ఆమె శక్తి మరియు జ్ఞానం యొక్క ప్రత్యేక అంశాన్ని సూచిస్తుంది. నవదుర్గలు కేవలం దైవిక అస్తిత్వాలు మాత్రమే కాదు, మనం మానవులుగా మన జీవితాల్లో పెంపొందించుకోవడానికి ప్రయత్నించే లక్షణాలను కూడా కలిగి ఉంటారు. వారి కథలు ద్వారా, నవదుర్గలు బలం, ధైర్యం, జ్ఞానం మరియు ఆధ్యాత్మిక పెరుగుదల గురించి విలువైన పాఠాలను మనకు బోధిస్తారు. నవదుర్గ లక్షణాలను అర్థం చేసుకోవడం మరియు అనుకరించడం ద్వారా, మనం జీవితంలోని సవాళ్లను మరింత సులభంగా మరియు నమ్మకంగా ఎదుర్కోవచ్చు. ఈ వ్యాసంలో, నవదుర్గ యొక్క ప్రతి రూపం యొక్క ప్రాముఖ్యతను మరియు వాటి నుండి మనం నేర్చుకోగల పాఠాలను మనం తెలుసుకుంటాం. దుర్గాదేవి యొక్క 9 రూపాలలో వివరణాత్మక వర్ణన..

**మా శైలపుత్రి :** దుర్గాదేవి యొక్క మొదటి రూపం అయిన మా శైలపుత్రి, హిమాలయాల కుమార్తె మరియు బలం మరియు స్థిరత్వం యొక్క లక్షణాలను కలిగి ఉంటుంది. ఆమె తరచుగా ఎద్దుపై స్వారీ చేస్తున్నట్లు చిత్రీకరించ బడు తుంది, ఇది ఆమె శక్తి మరియు బలాన్ని సూచిస్తుంది. మా శైలపుత్రి నుండి, మన మూలాలతో స్థిరంగా ఉండటం మరియు సిద్ధంగా ఉండటం యొక్క ప్రాముఖ్యతను మనం నేర్చుకుంటాము. ఆమె మన అంతర్గత బలాన్ని (అంటే మనలో ఉన్న మనమే గమనించని బలం )ఎలా ఉపయోగించాలో మరియు పట్టుదల మరియు సంకల్పంతో సవాళ్లను అధిగమించాలని మనకు బోధిస్తుంది. మా శైలపుత్రి లక్షణాలను అనుకరించడం ద్వారా, మన జీవితాల్లో స్థిరత్వం మరియు బలాన్ని పెంపొందించుకోవచ్చు.

**పాఠం:** సవాళ్లనుఎదుర్కొనేటప్పుడు బలంగా, సిద్ధంగా ు స్థిరంగా ఉండండి.

**మా బ్రహ్మచారిణి :** దుర్గాదేవి యొక్క రెండవ రూపం అయిన మా బ్రహ్మచారిణి స్వీయ క్రమశిక్షణదాన్నే స్వయం లేక వ్యక్తిగత నియంత్రణ అనుకో వచ్చు.అంకితభావానికి చిహ్నం. ఆమెను తరచుగా కోమల, కఠినన పద్ధతిలో చిత్రిస్తారు. స్వీయ నియంత్రణ అనేది తపస్సు యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపిస్తుంది. బ్రహ్మచారిణి మాత నుండి, మన శక్తిని సరైన మార్గంలో కేంద్రీకరించడం మరియు స్వీయ-క్రమశిక్షణను అభ్యసించడం యొక్క విలువను మనం నేర్చుకుంటాము. ఆమె మన లక్ష్యాలకు అంకితభావంతో మరియు నిబద్ధతతో ఉండటానికి, అంతర్గత బలం మరియు సంకల్ప శక్తిని పెంపొందించుకోవడానికి మనకు నేర్పిస్తుంది. . బ్రహ్మచారిణి మాత లక్షణాలను అనుకరించడం ద్వారా, మనం మన లక్ష్యాలను సాధించవచ్చు అపుడే ఆధ్యాత్మిక వృద్ధిని ప్రగతి సాధించవచ్చు.

**పాఠం:** స్వీయ-క్రమశిక్షణను నేర్చుకోవడం దానిపై దృష్టి కేంద్రీకరించండి మరియు లక్ష్యాలకు అంకితభావంతో చేయటం.

**మా చంద్రఘంటా :** దుర్గాదేవి యొక్క మూడవ రూపం అయిన మా చంద్రఘంటా ధైర్యం మరియు రక్షణకు చిహ్నం. ఆమె తరచుగా పులిపై స్వారీ చేస్తున్నట్లు చిత్రీకరించబడుతుంది, ఇది ఆమె ధైర్యం మరియు బలాన్ని సూచిస్తుంది. మా చంద్రఘంటా నుండి, "మనం నిర్భయంగా మరియు నమ్మకంగా ఉండటం మరియు మనల్ని మరియు ఇతరులను రక్షించుకోవడం యొక్క ప్రాముఖ్యతను నేర్చుకుంటాము". ఆమె మన అంతర్గత ధైర్యాన్ని ఉపయోగించుకుని భయాలు మరియు అడ్డంకులను అధిగమించడానికి మనకు బోధిస్తుంది. మా చంద్రఘంటా లక్షణాలను అనుకరించడం ద్వారా, మన జీవితాల్లో ధైర్యం మరియు రక్షణను పెంపొందించుకోవచ్చు.

**పాఠం:** వ్యక్తిగతంగా మరియు ఇతరులకు సహకరించి ధైర్యం, విశ్వాసం మరియు రక్షణను పెంపొందించుకోగల నేర్పు.

**మా కూష్మాండ :** దుర్గాదేవి యొక్క నాల్గవ రూపం అయిన మా కూష్మాండ సృజనాత్మకత మరియు శక్తి యొక్క స్వరూపం. ఆమె తరచుగా ఎనిమిది చేతులతో చిత్రీకరించబడుతుంది, ఇది ఆమె సృజనాత్మక సామర్థ్యాన్ని మరియు శక్తిని సూచిస్తుంది. మా కూష్మాండ నుండి, "మన సృజనాత్మక సామర్థ్యాన్ని ఉపయోగించడం మరియు సానుకూలత మరియు ఆనందాన్ని వ్యాప్తి చేయడం యొక్క ప్రాముఖ్యతను మనం నేర్చుకుంటాము." ఆమె సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవడం మరియు శక్తివంతంగా మరియు ఉత్సాహంగా ఉండటం నేర్పుతుంది. మా కూష్మాండ లక్షణాలను అనుకరించడం ద్వారా, మనం మన సృజనాత్మక సామర్థ్యాన్ని ఉపయోగించుకోవచ్చు మరియు మన జీవితాల్లో సానుకూలత మరియు ఆనందాన్ని తీసుకురావచ్చు.

పాఠం: వ్యక్తిగత సృజనాత్మక సామర్థ్యాన్ని ఉపయోగించుకోవటం అన్నిటా సానుకూలంగా ఉండి అందరికీ ఆనందాన్ని వ్యాప్తి చేయటము.

**మా స్కందమాత :** దుర్గాదేవి యొక్క ఐదవ రూపం అయిన మా స్కందమాత మాతృ ప్రేమ మరియు పెంపకానికి చిహ్నం. ఆమె తరచుగా కార్తికేయుడిని పట్టుకుని, ఆమె తల్లి ప్రేమ మరియు సంరక్షణను సూచిస్తుంది. మా స్కందమాత నుండి, "ఇతరులపై తల్లి ప్రేమ మరియు సంరక్షణను పెంపొందించుకోవడం మరియు రక్షణ మరియు మద్దతును అందించడం యొక్క ప్రాముఖ్యతను మనం నేర్చుకుంటాము" ఆమె మనకు పోషణ మరియు శ్రద్ధ వహించడం, మరియు మనకు మరియు ఇతరుల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం నేర్పుతుంది. మా స్కందమాత లక్షణాలను అనుకరించడం ద్వారా, మన జీవితాల్లో మాతృ ప్రేమ మరియు శ్రద్ధను పెంపొందించుకోవచ్చు.

**పాఠం:** ఇతరుల పట్ల మాతృ ప్రేమ, పోషణ మరియు రక్షణను పెంపొందించుకోండి.

**మా కాత్యాయనీ :** దుర్గాదేవి యొక్క ఆరవ రూపం అయిన మా కాత్యాయనీ ధైర్యం మరియు బలానికి చిహ్నం. ఆమె తరచుగా సింహంపై స్వారీ చేస్తున్నట్లు చిత్రీకరించబడుతుంది, ఇది ఆమె ధైర్యం మరియు శక్తిని సూచిస్తుంది. మా కాత్యాయనీ నుండి, "సరైన దాని కోసం నిలబడటం మరియు న్యాయం కోసం పోరాడటం యొక్క ప్రాముఖ్యతను మనం నేర్చుకుంటాము."ఆమె మన అంతర్గత బలం మరియు ధైర్యాన్ని ఉపయోగించుకోవడం మరియు అడ్డంకులు మరియు సవాళ్లను అధిగమించడం నేర్పుతుంది.మా కాత్యాయనీ లక్షణాలను అనుకరించడం ద్వారా, మన జీవితాల్లో ధైర్యం మరియు బలాన్ని పెంపొం దించుకోవచ్చు.

**పాఠం:** న్యాయం కోసం నిలబడండి, ధైర్యం మరియు బలాన్ని పెంపొందించుకోండి.

**మా కాళరాత్రి :** దుర్గాదేవి యొక్క ఏడవ రూపం అయిన మా కాళరాత్రి రక్షణ మరియు పరివర్తన మార్పు చిహ్నం. ఆమె తరచుగా ఉగ్ర రూపంలో చిత్రీకరించబడుతుంది, ఇది ఆమె శక్తి మరియు రక్షణను సూచిస్తుంది. కాళరాత్రి మాత నుండి, "మనల్ని మరియు ఇతరులను ప్రతికూల శక్తుల నుండి రక్షించుకోవడం మరియు మన జీవితాలను మంచిగా మార్చుకోవడం యొక్క ప్రాముఖ్యతను మనం నేర్చుకుంటాము" ఆమె మన అంతర్గత శక్తిని ఉపయోగించుకోవడం మరియు ప్రతికూలత మరియు అడ్డంకులను అధిగమించడం నేర్పుతుంది. కాళరాత్రి మాత లక్షణాలను అనుకరించడం ద్వారా, మనం మన జీవితాల్లో రక్షణ మరియు పరివర్తనను పెంపొందించుకోవచ్చు.

**పాఠం:** వ్యక్తిగత మరియు ఇతరులను రక్షించటం, జీవితాన్ని మార్చుకోండి మరియు ప్రతికూలతను అధిగమించండి

**మా మహాగౌరి :** దుర్గాదేవి యొక్క ఎనిమిదవ రూపం అయిన మా మహాగౌరి, స్వచ్ఛత మరియు ప్రశాంతతకు చిహ్నం. ఆమెను తరచుగా ప్రశాంతమైన మరియు ప్రశాంతమైన రూపంలో చిత్రీకరిస్తారు, ఆమె స్వచ్ఛత మరియు ప్రశాంతతను సూచిస్తుంది. మా మహాగౌరి నుండి, "అంతర్గత స్వచ్ఛత మరియు శాంతిని పెంపొందించుకోవడం మరియు ప్రతికూలత మరియు ఒత్తిడిని వదిలివేయడం యొక్క ప్రాముఖ్యతను మనం నేర్చుకుంటాము" ఆమె ప్రశాంతంగాఉండటమే కాక ప్రశాంతంగా ఉండటానికి మరియు మన శ్రేయ-స్సు మరియు ఆధ్యాత్మిక వృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడానికి మనకు బోధిస్తుంది. మా మహాగౌరి లక్షణాలను అనుకరించడం ద్వారా, మన జీవితాల్లో స్వచ్ఛత మరియు ప్రశాంతతను పెంపొందించుకోవచ్చు.

పాఠం: అంతర్గత స్వచ్ఛత, శాంతి మరియు ప్రశాంతతను పెంపొందించుకోండి.

**మా సిద్ధిదాత్రి** దుర్గాదేవి యొక్క తొమ్మిదవ రూపం అయిన మా సిద్ధిదాత్రి జ్ఞానం, జ్ఞానం మరియు ఆధ్యాత్మిక వృద్ధికి చిహ్నం. ఆమెను తరచుగా భక్తులకు వరాలను ప్రసాదించేదిగా చిత్రీకరించారు, ఆధ్యాత్మిక జ్ఞానం మరియు జ్ఞానోదయాన్ని ప్రసాదించే ఆమె శక్తిని సూచిస్తుంది. మా సిద్ధిదాత్రి నుండి, "జ్ఞానాన్ని కోరుకోవడం, జ్ఞానాన్ని పెంపొందించుకోవడం మరియు ఆధ్యాత్మిక వృద్ధిని పొందడం యొక్క ప్రాముఖ్యతను మనం నేర్చుకుంటాము". మన అంతర్గత సామర్థ్యాన్ని ఉపయోగించుకోవాలని మరియు ఆధ్యాత్మిక జ్ఞానోదయం కోసం కృషి చేయాలని ఆమె మనకు బోధిస్తుంది. సిద్ధిదాత్రి మాత లక్షణాలను అనుకరించడం ద్వారా, మనం మన జీవితాల్లో జ్ఞానం, జ్ఞానం మరియు ఆధ్యాత్మిక వృద్ధిని పెంపొందించుకోవచ్చు.

**పాఠం:** జ్ఞానాన్ని వెతకండి, జ్ఞానాన్ని పెంపొందించుకోండి మరియు ఆధ్యాత్మిక వృద్ధిని సాధించవచ్చు.

"నవదుర్గ లక్షణాలను పూజించడం మరియు అనుకరించడం ద్వారా, మన గురించి మరియు మన చుట్టూ ఉన్న ప్రపంచం గురించి లోతైన అవగాహనను పెంపొందించుకోవచ్చు మరియు ఆధ్యాత్మిక వృద్ధి మరియు జ్ఞానోదయాన్ని పొందవచ్చు. దేవత యొక్క ప్రతి రూపం మనకు విలువైన పాఠాలు మరియు లక్షణాలను బోధిస్తుంది, ఇవి జీవితంలోని సవాళ్లను అధిగమించడానికి మరియు మన లక్ష్యాలను సాధించడానికి సహాయపడతాయి.నవదుర్గ లక్షణాలను అర్థం చేసుకుని, వాటిని అనుకరించడం ద్వారా, మన జీవితాల్లో లోతైన ఉద్దేశ్యం మరియు అర్థాన్ని పెంపొందించుకోవచ్చు. మన అంతర్గత బలాన్ని మరియు సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడం, ధైర్యం మరియు విశ్వాసాన్ని పెంపొందించుకోవడం మరియు మన శ్రేయస్సు మరియు ఆధ్యాత్మిక వృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం నేర్చుకోవచ్చు. మనం నవదుర్గను పూజించి, గౌరవించేటప్పుడు, సత్యం, న్యాయం మరియు కరుణ సూత్రాల ద్వారా మార్గనిర్దేశం చేయబడిన జీవితాన్ని గడపడం యొక్క ప్రాముఖ్యతను మనకు గుర్తుచేస్తాము. నవదుర్గ లక్షణాలను స్వీకరించడం ద్వారా, మనం మనల్ని మనం మరింత మెరుగ్గా మార్చుకోవచ్చు మరియు మన చుట్టూ ఉన్న ప్రపంచంపై సానుకూల ప్రభావాన్ని చూపవచ్చు. నవదుర్గ ఆశీర్వాదాలు స్వీయ-ఆవిష్కరణ మరియు ఆధ్యాత్మిక వృద్ధి వైపు మన ప్రయాణానికి మార్గనిర్దేశం చేస్తాయి".

—. ఈడ్పుగంటి పద్మజారాణి

# రెస్టారెంట్ స్టైల్‌లో వెజిటెబుల్ పులావ్..

రైస్ వంటకాల్లో వెజిటబుల్ పులావ్ ఒక అద్భుతమైన వంటకం. రెస్టారెంట్లు లేదా ఫంక్షన్లలో చేసే పులావ్ రుచిచాలామందికి ఇష్టం ఉంటుంది. అయితే.. అదే రుచి ఇంట్లో తీసుకురావాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి. ఇంట్లోనే రెస్టారెంట్ స్టైల్ వెజిటబుల్ పులావ్ ఈజీగా తయారు చేసుకోవచ్చు. .

**కావాల్సిన పదార్థాలు:**

బాస్మతి బియ్యం - 2 కప్పులు, నెయ్యి - 3 టేబుల్ స్పూన్లు, నూనె - 2 టేబుల్ స్పూన్లు, ఉల్లిపాయలు - 1 (సన్నగా తరిగినవి), అల్లం-వెల్లుల్లి పేస్ట్ - 1 టేబుల్ స్పూన్, పచ్చిమిర్చి %-% 2-3 (సన్నగా తరిగినవి), క్యారెట్ - 1 (చిన్నగా తరిగినవి), బీన్స్ - అర కప్పు (చిన్నగా తరిగినవి), పచ్చి బఠానీలు %-% అర కప్పు, బంగాళాదుంప - 1 (చిన్నగా తరిగినవి) , కొత్తిమీర - కొద్దిగా, పుదీనా - కొద్దిగా,

**మసాలా దినుసులు:**

బిర్యానీ ఆకు - 1, లవంగాలు - 3-4, దాల్చిన చెక్క -చిన్న ముక్క, యాలకులు - 2, అనాస పువ్వు - 1, షాజీరా -అర టీస్పూన్



**తయారీ విధానం:**

1. ముందుగా, బాస్మతి బియ్యాన్ని శుభ్రంగా కడిగి 30 నిమిషాలు నానబెట్టాలి. 2. ఒక కుక్కర్ లేదా పెద్ద గిన్నెలో నెయ్యి, నూనె వేసి వేడి చేయాలి. నూనె వేడయ్యాక, అందులో బిర్యానీ ఆకు, లవంగాలు, దాల్చిన చెక్క, యాలకులు, అనాస పువ్వు, షాజీరా వేసి కొద్దిగా వేయించాలి.

3. ఇప్పుడు, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. 4. తరువాత, అల్లం-వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయేవరకు వేయించాలి. 5. ఇప్పుడు, తరిగిన కూరగాయలు (క్యారెట్, బీన్స్, బంగాళదుంపలు, పచ్చి బఠానీలు) వేసి రెండు నిమిషాలు వేయించాలి. 6. రుచికి సరిపడా ఉప్పు, కొద్దిగా పసుపు, కారం, ధనియాల పొడి వేసి బాగా కలపాలి. 7. ఇప్పుడు.. నానబెట్టిన బాస్మతి బియ్యం, కొత్తిమీర, పుదీనా వేసి మెల్లిగా కలపాలి. బియ్యం విరిగిపోకుండా జాగ్రత్త పడాలి. 8. రెండు కప్పుల బియ్యానికి మూడున్నర కప్పుల నీరు పోసి.. బాగా కలపాలి. నీటి శాతం కరెక్ట్‌గా ఉంటే పులావ్ పొడి పొడిగా వస్తుంది. 9. కుక్కర్ మూత పెట్టి.. మీడియం మంటపై రెండు విజిల్స్ వచ్చేంత వరకు ఉడికించాలి. 10. రెండు విజిల్స్ వచ్చాక మంట ఆపి, కుక్కర్ లోపల ఆవిరి పోయిన తరువాత మాత్రమే మూత తెరవాలి. 11. ఆ తరువాత పులావ్ ను మెల్లిగా ఒక గరిటెతో కలిపి, వేడి వేడిగా రైతా లేదా సలాడ్‌తో సర్వ్ చేయాలి. ఈ రెసిపీలో కొన్ని చిట్కాలు పాటిస్తే పులావ్ రుచి రెస్టారెంట్ స్టైల్‌లో ఉంటుంది. మసాలా దినుసులు, నెయ్యి ఎక్కువగా వాడితే మంచి సువాసన వస్తుంది. బియ్యం కరెక్ట్‌గా నానబెట్టడం కూడా చాలా ముఖ్యం. ఈ సులభమైన పద్ధతిలో ఇంట్లోనే వెజిటబుల్ పులావ్ తయారు చేసి ఆస్వాదించండి.

: బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కు ఈ మధ్య కాలంలో సరైన హిట్టు పడలేదు. అయినప్పటికీ వరుస సినిమాలతో ఆడియన్స్ పై దండయాత్ర చేస్తూనే ఉన్నాడు. 4 నెలల క్రితం 'భైరవం' తో ప్రేక్షకుల ముందుకు వచ్చి ప్లాప్ మూటగట్టుకున్న శ్రీనివాస్.. ఇప్పుడు 'కిష్కింధపురి' అనే హర్రర్ సినిమాతో మళ్ళీ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మరి ఈ సినిమాతో అయినా అతను హిట్టు కొట్టాడా? లేదా అనేది ఈ రివ్యూ ద్వారా తెలుసుకుందాం రండి

**కథ:**

'కిష్కింధపురి'కి చెందిన రాఘవ్ (బెల్లంకొండ సాయి శ్రీనివాస్), మైథిలీ (అనుపమ పరమేశ్వరన్) ఓ ఘోస్ట్ వాకింగ్ టూర్ కంపెనీలో పనిచేస్తూ ఉంటారు. ఓ పాడుబడ్డ బంగ్లాకి కొంతమంది జనాలను తీసుకెళ్లి కట్టుకథలు చెప్పి వాళ్ళని ఎంటర్టైన్ చేయడం వీళ్ళ జాబ్ డిస్క్రిప్షన్. అయితే 35 ఏళ్ళ క్రితం మూతబడ్డ సువర్ణ మాయ రేడియో స్టేషన్ కి వెళ్లాలని జనాలు రాఘవ్, మైథిలి అండ్ టీంని కోరతారు.అక్కడ కూడా ఏమీ ఉండదులే అని భావించి రాఘవ్, మైథిలి వెళ్తారు.కానీ కట్ చేస్తే అక్కడ నిజంగానే దెయ్యం ఉంటుంది. అక్కడ ఒక్క దెయ్యం మాత్రమే ఉందా? లేక ఇంకా అనేక దెయ్యాలు ఉన్నాయా? అసలు సువర్ణ మాయ రేడియో స్టేషన్ ఎందుకు మూతపడింది. మధ్యలో భూషణ్ వర్మ (తనికెళ్ళ భరణి), విశ్రవ పుత్ర (శాండీ) పాత్రలు ఏంటి? రాఘవ్, మైథిలి..లలో ఎవరికి దెయ్యం పట్టింది ఈ ప్రశ్నలకు సమాధానమే మిగిలిన సినిమా అని చెప్పాలి.

**విశ్లేషణ :**

దర్శకుడు కౌశిక్ పెగాళ్ళపాటి 'చావు కబురు చల్లగా' తర్వాత 3 ఏళ్ళు గ్యాప్ తీసుకుని చేసిన సినిమా ఇది. మొదటి సినిమాలో హీరోతో చాలా మంచి చెప్పించాడు. అయితే ఫిలాసఫీ ఆడియన్స్ కి అర్థం కాలేదు. ఫలితం మీకు తెలిసిందే. అందుకే అనుకుంట 2వ సినిమాకి జోనర్ మార్చేశాడు. ఫిలాసఫీ అర్థం చేసుకొని ప్రేక్షకులను భయపెట్టడమే లక్ష్యంగా 'కిష్కింధపురి' అనే హర్రర్ సినిమాతో వచ్చాడు. దీనికి కొంత మైథాలజీ టచ్ కూడా ఇచ్చాడు. తనకు మైథాలజీ పై ఎంత పట్టు ఉంది అనే విషయాన్ని ఈ సినిమాతో ప్రూవ్ చేసుకోవాలని భావించి ఉంటాడు. ఇక 'కిష్కింధపురి' సినిమా స్టార్టింగ్ నుండే అందరి దృష్టినీ ఆకర్షించేలా చేసింది చేతన్ భరద్వాజ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్. ఈ విషయంలో ఫస్ట్ క్రెడిట్ అతనికి ఇచ్చేయాలి. మొదట్లో లవ్ ట్రాక్ బోర్ కొట్టించే విధంగా ఉన్నప్పటికీ.. తన మ్యూజిక్ తో దానిని కవర్ చేశాడు చేతన్. తర్వాత బ్యాక్ టు బ్యాక్ హర్రర్ ఎలిమెంట్స్ వస్తాయి. అన్నీ కూడా ఆడియన్స్ ని భయపెట్టించే విధంగానే ఉంటాయి. దీంతో ఫస్ట్ హాఫ్ సంతృప్తిగా అనిపిస్తుంది. అయితే సెకండాఫ్ కు వచ్చే సరికి కథనం వీక్ అయ్యింది. ఎమోషనల్ కనెక్టివిటీ కూడా మిస్ అయ్యిం ది. దెయ్యం జనాలనుచంపాలనుకోవడానికి రివీల్ చేసిన రీజన్ ఏదైతే ఉందో.. అది కన్విన్సింగ్ గా అనిపించదు. కౌశిక్ రైటింగ్లో ఉన్న ఈ మైనస్లు అన్నిటినీ చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ కవర్ చేసింది. అందుకే ఎక్కువ మార్కులు చేతన్ మ్యూజిక్ కి వేయాలి. ఇక ఇలాంటి సినిమాలకు వి.ఎఫ్.ఎక్స్ వర్క్ చాలా కీల కం. ఆ విషయంలో నిర్మాతలు బడ్జెట్ పెట్టలేదో లేక సరైన వి.ఎఫ్.ఎక్స్ టీంని పెట్టుకోలేదో కానీ.. ఔట్పుట్ మాత్రం తేడా కొట్టేసింది. 'భైరవం' కంటే తక్కువ బడ్జెట్లో ఈ సినిమాని ఫినిష్ చేశానని నిర్మాత ఓ సందర్భంలో చెప్పడం జరిగిం ది. పైగా కౌశిక్ గత సినిమా ఫలితం, హీరో మార్కెట్ ని దృష్టిలో పెట్టుకుని.. తక్కువ బడ్జెట్లోనే ఈ సినిమాని ఫినిష్ చేసి ఉండొచ్చు. అందులో తప్పేమీ లేదు. కానీ సెకండాఫ్ పై దర్శకుడు ఇంకాస్త శ్రద్ద పెట్టి ఉంటే.. ఇంకొంచెం క్వాలిటీగా సినిమాని రూపొందించాలి అనే థాట్ నిర్మాతకి వచ్చి ఉండేది.




**నటీనటుల విషయానికి వస్తే..**

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఎప్పటిలానే తన స్క్రీన్ ప్రెజెన్స్ తో, యాక్షన్ సీక్వెన్స్..లతో ఆకట్టుకోవాలని చూశాడు. కానీ కొన్ని డైలాగులు చెప్పడానికి అతను చాలా ఇబ్బంది పడ్డాడు. అది అతని మోహంలో ఇట్టే తెలిసిపోతుంది. ఇక అనుపమ ఎప్పటిలానే తన మార్క్ పెర్ఫార్మన్స్ తో ఆకట్టుకుంది. సెకండాఫ్ లో ఈమె భయపెడుతుంది కూడా. ఈ మధ్య అనుపమ ఎంపిక చేసుకుంటున్న పాత్రలు బాగుంటున్నాయి. కానీ దక్కాల్సిన అప్రీషియేషన్ అయితే దక్కడం లేదు. ఇక శ్రీకాంత్ అయ్యంగార్, భద్రం, తనికెళ్ళ భరణి, హైపర్ ఆది వంటి నటీనటులు ఓకే అనేలా పెర్ఫార్మ్ చేశారు.

**ప్లస్ పాయింట్స్ :** మ్యూజిక్(ముఖ్యంగా నేపధ్య సంగీతం), ఫస్ట్ హాఫ్, ప్రీ ఇంటర్వెల్ బ్లాక్, హర్రర్ ఎలిమెంట్స్

**మైనస్ పాయింట్స్ :** సెకండాఫ్, లవ్ ట్రాక్

**మొత్తంగా** 'కిష్కింధపురి' కొన్ని ఫ్లాస్ ఉన్నాయి. కానీ ఎక్కువగా ప్లస్ పాయింట్స్ ఉండటం వల్ల డీసెంట్ హర్రర్ థ్రిల్లర్ మూవీ అనిపించుకుంటుంది.

---

తేజ సజ్జా చిన్న హీరోనే అయినా.. ఆయన ఎంచుకునే స్టోరీస్ ఆయనకు పాన్ ఇండియా గుర్తింపు తెచ్చిపెట్టాయి. ఇప్పటికే హనుమాన్ మూవీతో సూపర్ హీరోగా మారిపోయాడు. ఇప్పుడు అలాంటి సినిమా మిరాయ్తో మరోసారి వచ్చాడు. రాముడు అంటూ డివోషనల్ టచ్తో చేసిన ప్రమోషన్స్ బాగా వర్క్ అవుట్ అయ్యాయి. ఆ మూవీ నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఎలా ఉందో ఈ రివ్యూలో చూద్దాం..

**కథ :**

అశోకుడు కలింగ యుద్దం జయించిన తర్వాత ఆ రక్తపాతాన్ని చూసి అన్నింటినీ వదిలి, తన శక్తిలను 9 గ్రంథాల్లో పొందుపరుస్తాడు. ఆ 9 గ్రంథాలను 9 మంది యోధులు కాపాలకాస్తూ ఉంటారు. కలియుగంలో మహాభీర్ లామా (మంచు మనోజ్) ఆ గ్రంథాలను ఒక్కోదాన్ని స్వాధీనం చేసుకుంటూ వస్తాడు. 9వ గ్రంథం మృత్యువు జయించే శక్తిని ఇస్తుంది. దాన్ని కూడా మహాభీర్ సొంతం చేసుకుంటే ప్రపంచం వినాశనం అవుతుంది. 9వ గ్రంథం మహాభీర్కు చిక్కకుండా అడ్డుకునే బాధ్యత వేద (తేజ సజ్జా). అందుకు వేదకు మిరాయ్ కావాల్సి వస్తుంది. దీని అంతటికీ విభా (రితిక నాయర్) సాయం చేస్తుంది. మిరాయ్ ను వేద ఎలా దక్కించుకున్నాడు ? మహాభీర్ ను ఎలా ఎదుర్కొన్నాడు ? ఆ ప్రాసెస్లో వేద ఎలాంటి ఇబ్బందులు ఫేస్ చేశాడు ? అసలు 9వ గ్రంథాన్ని కాపాడే బాధ్యత వేదకు ఎందుకు వచ్చింది ? అందులో అభింక (శ్రియ) పాత్ర ఏంటి ? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

**విశ్లేషణ :**

డివోషనల్ టచ్తో చేసే సినిమాలకు తిరుగు ఉండదు. అది ఇప్పటికే చాలా సార్లు ప్రూవ్ అయింది. కార్తికేయ 2, హనుమాన్ వంటి సినిమాల టైంలో అది మనం చూశాం. డివోషనల్ టచ్తో పాటు మంచి కథ, కథనం, వీఎఫ్ఎక్స్ తోడు అయితే ఆడియన్స్కి ఈజీగా కనెక్ట్ అయిపోతుంది. ఇప్పుడు మిరాయ్ మూవీని అలానే




చేశారు. ఇతిహాసాల నుంచి తీసుకున్న కథ కాబట్టి, కావాల్సినంత డివోషనల్ టచ్ ఉంది. యాక్షన్స్ సీన్స్ బాగున్నాయి. వీఎఫ్ఎక్స్ అద్భుతం. తేజ సజ్జా, మంచు మనోజ్, జగపతి బాబు, శ్రియ లాంటి స్టార్ కాస్ట్ ఉన్నారు. ఇలా ఓ మంచి సినిమాకు కావాల్సినవి అన్నీ ఉన్నాయి. అన్నీ బాగా కుదిరాయి. అలా కుదిరినా%ా% డైరెక్టర్ సరిగ్గా డీల్ చేయకపోతే అన్నీ ఫెయిల్ అయ్యేవి. కానీ, ఇక్కడ డైరెక్టర్ కార్తిక్ ఘట్టమనేని చాలా బాగా డీల్ చేశాడు.

ఇంత తక్కువ బడ్జెట్లో ఇలాంటి సినిమా చేశాడు అంటే డైరెక్టర్ను శభాష్ అనాల్సిందే. అది ఒక్కటే కాదు.. కథను నడిపిన విధానం కూడా బాగుంది. అయితే, ఎక్కువ డీటైల్డ్ చూపించాలని అనుకున్నాడేమో డైరెక్టర్.. కొన్ని సీన్స్లో బోర్ ఫీల్ వస్తుంది. ఫస్టాఫ్ లో అసలు విషయాన్ని చెప్పి.. డైరెక్ట్ హీరో దగ్గరకు తీసుకెళ్లాడు. హీరో తన బాధ్యత ఏంటో కూడా త్వరగానే చూపించాడు. కానీ, ఎందుకో.. అక్కడ కాస్త ల్యాగ్ అయినట్టు అనిపిస్తుంది. సెకండాఫ్లో కూడా కథనం బానే నడుస్తుంది. కానీ, మళ్లీ ఏదో ల్యాగ్ అనేలా ఫీల్ వస్తుంది.

వీఎఫ్ఎక్స్ సూపర్గా ఉన్నాయి. అంత తక్కువ బడ్జెట్లో ఇలాంటి హై సీజీ వర్క్ చూపించడం నిజంగా గ్రేట్ అనుకోవాలి. కానీ, కొన్ని చోట్ల స్త్రై పల్లకింద రాయిలా తగులుతుంది. దాన్ని కూడా క్లియర్ చేసుకుంటే ఇంకా మంచి అవుట్ పుట్ వచ్చేది. క్లైమాక్స్లో రాముడు ఎంట్రీ ఉన్నా%ా% ఎక్కువ సేపు ఉన్నట్టు అనిపిస్తుంది. దీని వల్ల క్లైమాక్స్ ఫైట్ ఎఫెక్ట్ అయింది. యూట్యూబ్ లో మంచి వ్యూస్ తెచ్చుకున్న వైబ్ ఉంది సాంగ్ లేకపోవడం నిరాశపరిచింది.

మొత్తానికి అయితే, డైరెక్టర్ ఈగల్ లో వచ్చిన మైనస్ లను ఇక్కడ మళ్లీ రాకుండా జాగ్రత్తగా డీల్ చేశాడు అని చెప్పొచ్చు. తేజ సజ్జా ఫర్ఫామెన్స్కి వంక పెట్టలేం. సూపర్ హీరో సినిమాలు ఈయన కోసం ఉన్నట్టు నటించాడు. మంచు మనోజ్%ా% సరిగ్గా సెట్ అయ్యాడు ఈ పాత్రకు. గంభీర్యంగా వచ్చే వాయిస్ విలనీజాన్ని బాగా పండించింది. ఈ దెబ్బతో మంచు మనోజ్ పాన్ ఇండియా విలన్ అయిపోవచ్చు. ప్రభాస్ కనిపించలేదు కానీ, వాయిస్ వినిపించింది. అది సినిమాకు కొంతమేర హెల్ప్ చేసింది. రితికా నాయర్ చూడటానికి స్క్రీన్ పై బాగుంది. శ్రియ, జగపతి బాబు పాత్రలో ఒదిగిపోయారు. డైరెక్టర్ వెంకటేష్ మహా ఈ సినిమాలో ఎందుకు ఉన్నాడో అసలు అర్థం కాదు. ఆయన పాత్రకు సినిమాకు ఎలాంటి సంబంధం లేదు. సినిమాకు మరింత హెల్ప్ చేసింది మ్యూజిక్. గౌర హరి న్యాయం చేశాడు. ఎడిటింగ్ విషయానికి వస్తే.. సినిమాలో కొంత ట్రిమ్ చేయాల్సింది. కెమెరా పనితనం బాగుంది. నిర్మాణ విలువలు చాలా బాగున్నాయి. సినిమా కోసం నిర్మాతలు ఎక్కడా తగ్గలేదు అనేది స్క్రీన్ పై కనిపిస్తుంది.

**ప్లస్ పాయింట్స్ :** తేజ సజ్జా, మంచు మనోజ్, కథ , కథనం, మ్యూజిక్

**మైనస్ పాయింట్స్ :** ల్యాగ్ సీన్స్, వైబ్ ఉంది సాంగ్ లేకపోవడం, సెకండాఫ్లో కొంత వరకు

**మొత్తానికి:** మిరాకిల్ మిరాయ్

---

అంకిత్ కొయ్య హీరోగా చేసిన మరో సినిమా 'బ్యూటీ' ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రిలీజ్ కి ముందు కొంచెం ఎక్కువగానే సౌండ్ చేసిన ఈ సినిమా.. ఆ స్థాయి ఫలితాన్ని అందుకుందో లేదో ఈ రివ్యూ ద్వారా తెలుసుకుందాం రండి%ా

**కథ :**ఓ క్యాబ్ డ్రైవర్ అయినటువంటి నారాయణ(నరేష్).. తన కూతురు అలేఖ్యని(నీలఖి) కష్టపడి చదివిస్తూ ఉంటాడు. అయితే కూతురు అంటే ప్రాణంగా భావించే నారాయణ.. ఆమె అడిగినదల్లా వెనకాడకుండా ఇస్తూ ఉంటాడు. ఓ దశలో అలేఖ్య.. నారాయణని ఏకంగా స్కూటి అడుగుతుంది. తన ఫ్రెండ్ కొనుక్కుంది కదా అని ఆమె కూడా తన తండ్రిని కోరుతుంది. అయితే నారాయణ 'స్కూటి నేర్చుకుంటే కొని పెడతాను' అని చెబుతాడు. దీంతో ఆమె అర్జున్ కు(అంకిత్ కొయ్య) దగ్గరవుతుంది. స్కూటి కారణంగా మొదలైన వీరి పరిచయం.. తర్వాత స్నేహంగా.. అటు తర్వాత ప్రేమగా మారుతుంది.అయితే ఒకసారి వీరిద్దరూ వీడియో కాల్ మాట్లాడుకుంటూ ఉండగా.. అలేఖ్య తల్లికి(వాసుకి) దొరికేస్తారు. దీంతో అలేఖ్యని ఆమె తల్లి మందలిస్తుంది. అర్జున్ తో ప్రేమ వ్యవహారం మానుకోవాలని ఒత్తిడి చేస్తుంది. ఈ నేపథ్యంలో అలేఖ్య.. తనని ఎక్కడికైనా తీసుకుపొమ్మని అర్జున్ ను అడుగుతుంది. ప్రేయసి కోరిక మేరకు అర్జున్ ఆమెను హైదరాబాద్ కి తీసుకెళ్ళిపోతాడు. ఆ వెంటనే వీళ్ళని అనుకోకుండా పోలీసులు అరెస్ట్ చేస్తారు. అసలు పోలీసులు ఎందుకు అలేఖ్య, అర్జున్..లను అరెస్ట్ చేశారు. తర్వాత నారాయణ ఏం చేశాడు? చివరికి వీళ్ళ ప్రేమకథ ఏమైంది? అనే ప్రశ్నలకి సమాధానమే మిగిలిన సినిమా.

**విశ్లేషణ :** ఓ యదార్థ సంఘటన ఆధారంగా 'బ్యూటీ'ని తెరకెక్కించినట్టు చిత్ర బృందం ప్రమోషన్స్ లో చెప్పుకొచ్చింది. అలాగే ప్రమోషన్స్ లో దర్శకుడు మారుతీ ఇచ్చిన స్పీచ్ కూడా ఈ సినిమాని వార్తల్లో నిలిపింది. యూత్ ఫుల్ లవ్ స్టోరీస్..కి




మొదటి నుండి మంచి డిమాండ్ ఉంది. కరెక్ట్ గా తీస్తే వీటికి టార్గెటెడ్ ఆడియన్స్ ఆదరణ గట్టిగానే ఉంటుంది. పైగా యధార్థ కథ అనే కలరింగ్ ఇవ్వడం వల్ల.. ఏదో విషయం ఉంది అనే భావనతో సినిమాకి వెళ్తారు టార్గెటెడ్ ఆడియన్స్. కానీ ఫస్ట్ హాఫ్ ాసిన తర్వాత.. ఇందులో కొత్తగా ఏమీ లేదు కదా? అనే ఫీలింగ్ కలుగుతుంది.ఆల్మోస్ట్ సెకండాఫ్ కూడా అలానే సాగుతుంది. కానీ క్లైమాక్స్ లో ఊహించని ట్విస్ట్ ఇచ్చి ఆసక్తిని రేకెత్తించారు. అది కూడా కొత్తగా ఏమీ అనిపించదు. కానీ ఈ సినిమా ఫ్లోకి అలాంటి ట్విస్ట్ వస్తుందని ఊహించం. అలా ఉంటుంది ఆ ట్విస్ట్. దర్శకుడు జె.ఎస్.ఎస్ వర్ధన్ ఓ యధార్థ సంఘటనను తీసుకుని దానికి ఎక్కువ లవ్ స్టోరీ కలరింగ్ ఇచ్చాడు.తర్వాత తండ్రీ కూతుర్ల ఎమోషన్ కి షిఫ్ట్ చేశాడు. అయితే అవి హైలెట్ అనే రేంజ్లో ఏమీ ఉండవు. ఇటీవల 'త్రిభాణధారి బార్బరిక్' అనే డిఫరెంట్ మూవీ నిర్మించిన విజయ పాల్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. నిర్మాణ విలువలకు ఎటువంటి లోటు చేయలేదు.

**నటీనటుల విషయానికి వస్తే..** అంకిత్ కొయ్య హీరోగా వరుస సినిమాలు చేస్తున్నాడు. కానీ అతని మార్క్ కామెడీ మాత్రం మిస్ చేసేస్తున్నాడు అనిపిస్తుంది. అతని ప్లస్ పాయింటే అది. ఎమోషనల్ సీన్స్ లో అతను తేలిపోతున్నాడు. కొత్తగా తనను తాను ఆవిష్కరించుకోవాలి అనుకున్నప్పుడు కథల ఎంపికలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.ఇక హీరోయిన్ గా చేసిన నీలఖి మైనర్ బాలికగా కరెక్ట్ గా సెట్ అయ్యింది. ఆమె నుండి మెచ్యూర్డ్ పెర్ఫార్మన్స్ ఆశిస్తే తప్పే అవుతుంది కాబట్టి.. ఆమెకు పాస్ మార్కులు వేసేయొచ్చు. ఇక సీనియర్ నరేష్ మరోసారి తనకు అలవాటైన తండ్రి పాత్రలో ఒదిగిపోయాడు. కానీ అతని భార్యగా వాసుకి రాంగ్ ఛాయిస్ అనే చెప్పాలి. ఎందుకో ఇద్దరూ భార్యాభర్తలు అంటే చూడటానికి ఇబ్బందిగానే అనిపించింది. ప్రసాద్ బెహరా,నితిన్ ప్రసన్న వంటి వాళ్ళు జస్ట్ ఓకే.

**ప్లస్ పాయింట్స్ :** క్లైమాక్స్, నరేష్ యాక్టింగ్నిర్మాణ విలువలు

**మైనస్ పాయింట్స్ :** డైరెక్షన్జి, ఫస్ట్ హాఫ్

**మొత్తంగా... ఈ సినిమాకి 'బ్యూటీ' అని** పేరు పెట్టారు కా నీ 'స్కూటి' అని పెట్టుంటే బాగుండేది. టార్గెటెడ్ ఆడియన్స్ ని కూడా బోర్ కొట్టించే ఈ సినిమా కథ,కథనాలు .. ఓటీటీ ఆడియన్స్ ని మాత్రం ఆకట్టుకునే అవకాశం ఉంది.

సూర్య
www.suryaa.com
21.9.2025



# 21. 9.2025 నుంచి 27.9.2025 వరకు

# ద్వాదశరాశి ఫలములు (వార ఫలాలు)



## మేషరాశి

**అశ్విని 1,2,3,4 పాదములు - భరణి 1,2,3,4 పాదములు కృతిక 1వ పాదము**

వారం ప్రారంభంలో ముఖ్యంగా సంతాన సంబంధ అంశాలలో, పెట్టుబడుల కొరకు చేసే ప్రయత్నాలలో శాంతి తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులు విద్యాపరమైన విషయాలలో డిస్ట్రాక్షన్స్ లోను కాకుండా జాగ్రత్తగా వ్యవహరించి విజయాలు సాధించాలి. అనవసరమైన డిప్రెసివ్ థింకింగ్ నుంచి బయటికి రావాలి. అనవసర ఆలోచనలు అపోహలు చికాకు కలిగిస్తాయి వృత్తికి సంబంధించిన విషయాలలో వృత్తి వ్యాపార అభివృద్ధి కొరకు మీరు తీసుకునే నిర్ణయాలలో మానసిక అశాంతి ఆందోళన అధికంగా ఉంటాయి. పెద్దలు గురువులు మొదలైన వారి డైరెక్షన్లో క్రమశిక్షణతో ముందుకు వెళ్లి అనుకున్న పనులు సాధించాలి. బెట్టింగులు మొదలైన వాటికి దూరంగా ఉండాలి. ఇతరులకు రుణములు ఇచ్చే విషయంలో, భాగస్వామి ఆరోగ్య, వ్యాపార అంశాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.



## వృషభరాశి

**కృతిక 2,3,4 పాదములు - రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు**

వారం ప్రారంభంలో గృహ వాతవరణం కొంత అసౌకర్యంగా, స్థిమితం తక్కువగా ఉంటుంది. అధికారులతో అభిప్రాయ బేదములకు దూరంగా ఉండాలి. చరస్థిరాస్తులు, పెట్టుబడుల విషయంలో, నిర్ణయ సామర్థ్యం తగ్గుతుంది. తల్లి ఆరోగ్యం, డ్రైవింగ్, గృహ వాహన సంబంధ రిపేరులు, విద్యార్థులకు విద్యాసంబంధ అంశాల మీద ఆసక్తులు, నూతన విద్యా విషయం సేకరణ, కొత్త ప్రదేశాలలో ఆహార స్వీకరణ మొదలైన విషయాలు అస్థిరత పెంచుతాయి. వారాంతములో జ్ఞాపక శక్తి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ జూదములు అనవసరమైన పెట్టుబడుల జోలికి వెళ్లకుండా, శత్రువుల మీద విజయాన్ని సాధిస్తూ, వృత్తిలో గౌరవాన్ని పెంపొందింప చేసుకుంటూ, జీవిత భాగస్వామికి సంబంధించిన ఆర్థిక విషయాలలో అభివృద్ధితో, గృహసౌఖ్యాన్ని పెంపొందించుకునే, వృత్తిపరమైన విషయాలలో ఒత్తిడి అధికంగా ఉంటుంది.



## మిథునరాశి

**మృగశిర 3,4 పాదములు - ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు**

వారం ప్రారంభం దగ్గర ప్రయాణాల్లో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకునుట అతి ముఖ్యం. ధైర్య సాపాసాలు పెరుగుతాయి, ప్రయాణాల కొరకు ఆలోచనలు చేస్తారు, అయినప్పటికీ కూడా కమ్యూనికేషన్ విషయంలో, నిర్ణయాలు తీసుకుని అభిప్రాయంలో, మీడియేటర్ షిప్ కి దూరంగా ఉండాలి. రైటింగ్ స్కిల్స్ ని పెంచుకోవాలి. తోబుట్టువులతో మిత్రులతో మంతనాలు జరిపేటప్పుడు, అభిప్రాయాలు స్థిరపరచుకొనేటప్పుడు, స్థిరాస్తుల విషయాల్లో కుటుంబ సభ్యులతో వ్యత్యాసం రాకుండా వారి అభిప్రాయాలకు కూడా తగిన విధంగా గౌరవాన్ని ఇచ్చి గౌరవాన్ని పెంపొందించుకోవాలి. వృత్తి చేసే ప్రదేశాలలో మీరు పడే కష్టానికి తగిన గుర్తింపు గౌరవంతో పెద్దలయొక్కఆశీస్సులు సహకారాన్నిపొందగలుగుతారు. న్యాయ సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. కొన్ని సందర్భాల్లో శత్రువులే మిత్రులుగా మారే అవకాశం కనబడుతోంది.



## కర్కాటక రాశి

**పునర్వసు 4వ పాదము - పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభంలో ముఖ్యంగా మీ భాగస్వామి కుటుంబ సభ్యులతో చర్చలలో పాల్గొనేటప్పుడు, ముఖ్యుల నుంచి దూర ప్రదేశాల నుంచి వర్తమానాలు అందడం వలన గాని కొంత ఘర్షణాత్మకమైన మానసిక పరిస్థితి ఎదురవుతున్నప్పటికీ దానిని నియంత్రించుకో కలిగిన శక్తి మీరు అభివృద్ధి చేసుకోగలరు పౌరుషంగా మీరు మాట్లాడే మాటల వల్ల తోబుట్టువులతోనూ, క్రింద పనిచేసే సిబ్బందితోనూ, ఆత్మీయులతోనూ ఇబ్బందులు కనబడుతున్నాయి. ఆచితూచి వ్యవహరిస్తూ ముందుకు వెళ్లాలి. వపూర్వపు ప్రమాణాల వల్ల ఆర్థిక, కుటుం బ వ్యవహారాలలో అభిప్రాయ భేదములు వచ్చే అవ కాశము లున్న రీత్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అనవ సర వ్యక్తుల జోక్యం భాగస్వామ్య వ్యవహారాలలో చికాకును రెట్టింపు చేస్తుంది. స్థిరాస్తుల విషయంలో వాహన సదు-పాయాలలో, వ్యక్తుల సహకారం



## సింహరాశి

**మఖ 1,2,3,4 పాదములు - పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము**

ప్రారంభంలో ముఖ్యంగాఈ రాశి వారు వ్యక్తిగత ఇమేజ్ ని కాపాడుకోవాలి. రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలి, ఇబ్బంది పెట్టే శత్రువుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నైపుణ్యాలు పెంచుకుంటూ న్యాయపరమైన విషయాల మీద దృష్టి సారిస్తూ ముందుకు వెళ్లాలి. అనవసర చికాకులకి దూరంగా ఉండాలి. ఆరోగ్య మానసిక విషయాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రశాం తత చాలా తక్కువగా ఉంటుంది. సాంఘిక సంబంధాల విషయంలో ఉన్నత స్థాయి వ్యక్తులతోనూ, ఆధ్యాత్మిక స్త్రీలతోనూ వ్యవహరించేటప్పుడు, సంబంధం లేని కొత్త వ్యక్తుల జోక్యంతోను మనసు స్థిమితం తగ్గుతుంది. ప్రియమైన వ్యక్తులతో వివాదాలకు దూరంగా ఉండాలి. జీవిత భాగస్వామితో వ్యాపార భాగస్వాములతోనూ అపార్థములకు దూరం మంచిది. వారం మధ్య లో అన్నదమ్ములతో, కొలీగ్స్ తో ఉన్నత స్థాయి వ్యక్తులతో అపార్థాలకు, మాట పట్టింపులు అవకాశం



## కన్యారాశి

**ఉత్తర 2,3,4 పాదములు - హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు**

ప్రారంభంలోఅనవసర ఖర్చులు, ప్రయాణాలు, అధికంగా ఉంటాయి. విద్యార్థులకు విద్యాపర మైన విషయాలలో శ్రద్ధ తక్కువగా ఉంటుంది. జ్ఞాపక శక్తిని పెంపొందించుకొనుటకు హయగ్రీవాయ నమః శ్లోకము జపించటం మేలు. మానసిక ప్రశాంతత తక్కువగా ఉండడంతో పాటు, ఏదో తెలియని ఒంటరితనం ఆలోచనలు అధికం. దీర్ఘకాలిక అనారోగ్యాల విషయంలో నిర్లక్ష్యము తగదు. భాగస్వామి ఆరోగ్యం కొరకు ఖర్చుల. వ్యాపార రంగంలో ఉండే వారితో ఆర్థిక సంబంధమైన అంశాలలో మాట పట్టింపులకు జగడములకు దూరము మేలు. తండ్రిఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకుంటారు. ఉన్నత విద్య సంబంధిత దూర ప్రయాణాలు తాత్కాలికంగా వాయిదా పడే అవకాశం ఉంది. పౌరుషంగా మాట్లాడటం వల్ల కుటుంబ సభ్యులతో దూరం పెరుగుతుంది. పన్ను కన్ను మొదలు వాటికి సంబంధించిన ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.



## తులారాశి

**చిత్త 3,4 పాదములు - స్వాతి 1,2,3,4 పాదములు విశాఖ 1,2,3 పాదములు**

వారం ప్రారంభంలోదూర ప్రయాణాలకి అవకాశములు. నెట్వర్క్ పెంపొందించుకుంటారు. మిత్రుల కొరకు, దూరపు ప్రదేశాల్లో ఉండే ఆప్తుల కొరకు అధిక ఖర్చులు. మార్కెటింగ్ రంగంలో ఉండేవారు కొత్త అవకాశాల్ని చేజిక్కించుకుంటారు వృత్తిపరమైన విషయాలలో, లాభాలలో నూతన ప్రయత్నాలు, అవకాశాలు కొత్త ఆశల్ని చిగురింపచేస్తాయి. వస్తు వాహన సేకరణ కొరకు ప్రణాళికలు. తల్లి ఆరోగ్యం మీద శ్రద్ధ. వారం మధ్యలో వృత్తిపరమైన విషయాలలో గాసిప్స్ కి వ్యక్తులతో విభేదాలకు దూరంగా ఉండాలి. అనవసర ఖర్చుల్ని నిరోధించాలి. శత్రు రోగ రుణాలు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది, స్థిరాస్తుల కొరకు ప్రయత్నాలు చేస్తారు. భాగస్వామి తరుపు బంధువుల ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. వారాంతంలోవిందు వినోదాల్లో పాల్గొంటారు,



## వృశ్చిక రాశి

**విశాఖ 4వ పాదము - అనురాధ 1,2,3,4 పాదములు జ్యేష్ఠ 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభంలో వృత్తిపరమైన విషయాలలో అధిక శ్రద్ధ బాధ్యతలు ఒత్తిడి అధికంగా ఉంటాయి. వృత్తిపరంగా కొత్త ప్రదేశాలలో నూతన అవకాశాల కొరకు దూర ప్రదేశాలలో ఉండే మిత్రుల సహకారంతో ప్రయత్నాలు చేస్తారుశక్తికి మించిన పనులు. అయినప్పటికీ పడుతున్న శ్రమకి తగిన విధంగా ఫలితం లాభదా యకంగా ఉండే అవకాశం ఉంది. వృ. ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి. ప్రియమైన వ్యక్తుల విషయంలో, సంతానం అభివృద్ధి, పెట్టుబడుల సంబంధిం చిన విషయాలలో అనుకూలమైన కొత్త ఆలోచనలు చేస్తా రు. వ్యక్తులతో విభేదాలు రాకుండా ఉద్వేగాలను సమన్వయ పరచుకుంటూ ముందుకు వెళ్లాలి. వారాంతములో స్నేహితులతో కలిసి దగ్గర ప్రయాణానికి, వారి ఆరోగ్యము అభివృద్ధి అవసరముల నిమిత్తము కొరకు ధనాన్ని ఖర్చు చేస్తా రు. కమ్యూనికేషన్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.



## ధనస్సు రాశి

**మూలా 1,2,3,4 పాదములు - పూర్వాషాడ 1,2,3,4 పాదములు - ఉత్తరాషాడ 1వ పాదము**

ప్రారంభంలో ఆధ్యాత్మిక ఆలోచనలు, ఉపాసన బలాన్ని పెంచుకుంటారు. సంతృప్తి తక్కువగా ఉంటుంది. ఉన్నత విద్య కొరకు ప్రయత్నాలు చేసే వారికి దూర ప్రదేశాల్లో విద్యా అవకాశాలు. క్షేత్ర సందర్శన చేస్తారు. తండ్రి ఆరోగ్యం మీద ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారు. వారి కొర కు ఖర్చులు చేస్తారు. వృత్తి వ్యాపారాలు చేసే ప్రదేశాల్లో ఆటంకాలు ఆలస్యాలు పని ఒత్తిడి అధికంగా ఉండటం వల్ల కొంత చికాకులుకలుగుతాయి. వారము చివరిలో పూర్వపు అప్పులు తీరుస్తారు. శత్రువుల మీద విజయాన్ని సాధిస్తారు, విద్యార్థులకు పోటీలలో గట్టి శ్రమ తో ఫలితాలు సాధిస్తారు. భూమి కొనుగోలు పెట్టుబడుల మీద, లేదా సంబంధించిన ఆదాయం రాకడ మీద ద్రుష్టి నిలుపుతారు. ఆర్థిక విషయాలలో కొంత అసంతృప్తి ఉంటుంది బంధువుల రాక, ఒత్తిడి, నిద్రలేమి అధికంగా ఉంటాయి. గృహ వాతావరణం కొంత అశాంతి అసంతృప్తి ఎమోషన్స్ తో కూడి ఉంటుంది.



## మకరరాశి

**ఉత్తరాషాడ 2,3,4 పాదములు - శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు**

వారం ప్రారంభంలో మానసిక విశ్రాంతి లేని తనం వల్ల కూడా కొంత ఆలోచనలు పదేపదే రావడం వల్ల కూడా ఇబ్బందులు అధికంగా ఉంటాయి. మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలి యోగ మెడిటేషన్ వంటివి చాలావరకు ఉపయోగకరంగా ఉంటాయి, ముఖ్యంగా నిద్రలేమి, అనుకోనిచికాకులు, ఆర్థిక విషయాలు స్థిరాస్తుల సంబంధ విషయాలలో నిర్ణయ సామర్థ్యం, మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది తెలియని ఆందోళన అధికం గా ఉంటుంది ఆధ్యాత్మిక చింతనని పెంపొందించు కోవడానికి చేసే కార్యక్రమాల్లో కూడా ఆలస్యాలు. ప్రయాణాలు, ఉన్నత విద్యాసంబంధ అంశాలు, ఆర్థిక భూసంబంధ అంశాలు, పూర్వపు పెట్టుబడుల మీద వచ్చే ఆదాయపు ఆలోచనలలో అంతరాయాలు. కుటుంబంలోని వ్యక్తులతో మాట పట్టింపులు ఘర్షణ కోపానికి దూరంగా ఉండాలి, తీసుకునే ఆహార విషయంలో కూడా అధిక శ్రద్ధ అవసరం,



## కుంభ రాశి

**ధనిష్ఠ 3,4 పాదములు - శతభిషం 1,2,3,4 పాదములు పూర్వాభాద్ర 1,2,3 పాదములు**

వారం ప్రారంభంలో విదేశాల్లో ఉండే స్వదేశీ వ్యక్తులతో చర్చలు అనంతరం కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. అనవసరమైన ఖర్చులను నియంత్రించుకోవాలి. వ్యాపార వ్యవహారాలలో భాగస్వామితోనూ, వారసత్వపు అంశాలు కుటుంబ సభ్యులతోనూ ఘర్షణాత్మక వైఖరికి దూరంగా ఉండడం మంచిదిజీవిత భాగస్వామి యొక్క ఆరోగ్య మీద శ్రద్ధ వారి సంబంధించిన ఖర్చులు అధికంగా ఉంటాయినూతన స్నేహ సంబంధాలు పెంపొందించుకోవడానికి ఎక్కువ కృషి చేస్తారు. రహస్య శత్రువులని అధిగమించడానికి, వృత్తిలో నైపుణ్యాలు పెంచుకోవడానికి, న్యాయపరమైన అంశాల మీద శ్రద్ధతో కొంతవరకు ఖర్చులు చేస్తారు. కుటుంబ వ్యక్తులతో మాట పట్టింపులకు, ఆర్థిక విషయాలలో ప్రమాణాలకు, అది నిలబెట్టుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలలో ఆలస్య లకు తగినంత దూరంగా ఉండడం వల్ల మానసిక ప్రశాంతతను పెంపొందించుకున్న వారవుతారు.



## మీన రాశి

**పూర్వాభాద్ర 4వ పాదము - ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు - రేవతి 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభంలో వ్యక్తిగత అభివృద్ధి కొరకు కృషి చేస్తారు న్యాయపరమైన విషయాల్లో అనుకూలంగా ఉంటుంది. నిత్య జీవితంలో మార్పు కొరకు కృషి చేస్తారు. నూతన శక్తి పెరుగు తుంది, కొత్త ఆలోచనలు చేస్తారు. రోగనిరోధకశక్తిని పెంపొందించుకోవాలి శత్రువుల, రుణాలు మీద విజయాన్ని సాధిస్తారు .ముఖ్యంగా యోగ మెడిటేషన్ వాకింగ్ మొదలైన వాటి మీద శ్రద్ధ చూపిస్తారు. జాయింట్ వ్యవహారాల మీద దృష్టిని సారిస్తారు. వృత్తిపరంగా అభివృద్ధి కొరకు నూతన ఆలోచనలు చేస్తారు. క్రీడారంగంలో ఉన్నవారికి ఉన్నతమైన సమయంగా చెప్పొచ్చు. పోటీల మీద ఆసక్తి పెరుగుతుంది. విదార్థులు శ్రమతో మంచి విజయాన్ని సాధిస్తారు. వారము మధ్యలో డ్రైవింగ్ చేసే వ్యక్తులు తగిన విధంగా జాగ్రత్త తీసుకోవాలి. ఆరోగ్య విషయం మీద శ్రద్ధ తీసుకోవాలి. ే అనవసర ఖర్చులు అధికమవుతాయి.

నిర్వాహణ : స్వర్ణ కంకణ సన్మానిత, జ్యోతిష చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద

డా. ఈడ్పుగంటి పద్మజారాణి

9849252852 - 7506976164 - padma.suryapaper@gmail.com



సూర్య
www.suryaa.com
21.9.2025


